
4th ANNIVERSARY
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
వెలుగు




CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 23 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 171/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## కాలువలకు నీటిని విడుదల..
# చేయండి

ఆగస్టు 20లోగా బర్లీ పొగాకు కొనుగోలు పూర్తిచేయాలి

- ఆగస్టు 15లోగా మామిడి రైతులకు చెల్లింపులు చేయాలి
- అపార్ట్‌మెంట్ల ముంగిటకే మొబైల్ రైతుబజార్లు
- వ్యవసాయ, అనుబంధ రంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి:** రాష్ట్రంలోని అన్ని కాలువల ద్వారా సాగు అవసరాలకు నీటిని విడుదల చేయాలని.. చివరి ఆయకట్టు వరకూ అందేలా చూడాలని జలవనరులశాఖ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. 'నాగార్జునసాగర్ కుడికాలువకు నీటిని విడుదల చేయండి. కాలువల్లో పూడిక తీయించి ప్రవాహాలకు అంతరాయం లేకుండా చూడాలి. సాగునీటి సంఘాల ప్రతినిధులతో వర్చువల్ సమావేశాలు నిర్వహిస్తాం' అని చెప్పారు. వ్యవసాయ అధికారులు, సిబ్బందికి సీజన్‌లో.. వ్యవసాయేతర పనులు అప్పగించవద్దని కలెక్టర్లకు సీఎం స్పష్టం చేశారు. 'ఆగస్టు 20లోగా హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలు పూర్తి చేయాలి. ఆగస్టు 15లోగా మామిడి రైతులకు చెల్లింపులు చేయాలి. రైతుల నుంచి మామిడి కొనుగోలు చేయని కంపెనీలపై కఠినచర్యలు తీసుకోవాలి' అని పేర్కొన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలపై మంగళవారం సాయంత్రం సచివాలయంలో సుమారు 4 గంటలకు పైగా సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా కవర్లు కట్టి పండించిన మామిడి పండ్లను చంద్రబాబు పరిశీలించారు. 'అన్నదాతా సుఖీభవ పథకంలో 47.42 లక్షల మంది రైతుల ఈ-కేవైసీ పూర్తయింది. ప్రతి రైతుకూ ఈ పథకం ద్వారా సాయం అందేలా చూడాలి' అని చంద్రబాబు ఆదేశించారు. ఏ సర్వే నంబర్లో ఏ పంట సాగు చేస్తున్నారో తెలుసుకునేందుకు ఉపగ్రహ సర్వే విధానం అనుసరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో ఉపగ్రహ సర్వే ద్వారా సమగ్ర సమాచారం అందిందని చెప్పారు. ఒక ప్రాంతంలో ఒకే తరహా పంటలు వేసేలా రైతు సేవాకేంద్రాల నిర్వాహకుల ద్వారా రైతుల్లో అవగాహన కల్పించాలని చంద్రబాబు చెప్పారు. చంద్రబాబు సమీక్షలోని ముఖ్యాంశాలు.. ఆక్వా రంగంలో దాణాగా చికెన్ వ్యర్థాలను ఉపయోగించే వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. అలాంటివారికి రాయితీ విద్యుత్తు నిలిపివేసే అంశాన్ని పరిశీలించాలి. పంటల సాగులో నాణ్యతకు పెద్దపీట వేయాలి. అంతర్జాతీయ ఎగుమతులకు వీలుగా మన ఉత్పత్తులు ఉండాలి. ఆర్గానిక్ ఉత్పత్తుల ..2వ పేజీలో

## ఏపీలో జిల్లాలు, మండలాలు
### పేర్ల మార్పులపై మంత్రివర్గ
# ఉపసంఘం

**అమరావతి:** ఏపీలో జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దుల పేర్లు మార్పులు చేర్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీటిపై అధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో సభ్యులుగా ఏడుగురు మంత్రులను నియమించింది. వీరిలో అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. దీనికి కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉపసంఘంలోని మంత్రులు పరిపాలనా సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని తెలిపింది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘానికి ప్రభుత్వం సూచించింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశించాలని, ..2వ పేజీలో



# స్థిరాస్తి రంగానికి ఊతం


### డెవలప్‌మెంట్ అగ్రిమెంట్, సేల్ కం జీపీఏ స్టాంపు డ్యూటీ తగ్గింపు
### 4 నుంచి 1 శాతానికి ప్రభుత్వ ఉత్తర్వులు

**అమరావతి:** స్థిరాస్తి రంగానికి ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ యజమానులతో చేసుకునే అభివృద్ధి ఒప్పందం (డెవలప్‌మెంట్ అగ్రిమెంట్), సేల్ కం జీపీఏ కింద 4% వరకు చెల్లించాల్సిన స్టాంపు డ్యూటీని ఒక శాతానికి పరిమితం చేస్తూ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. ఈ స్టాంపు డ్యూటీని వైకాపా ప్రభుత్వ హయాంలో పెంచారు. భూ యజమానులు, బిల్డర్ల

2

## భారత్‌లో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎలా జరుగుతుంది.. అర్హులు ఎవరు?

ఉపరాష్ట్రపతి, రాజ్యసభ సభాపతి జగదీప్ ధన్‌ఖర్ సోమవారం అర్ధరాత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలు రాజీనామాకు దారి తీశాయి. ఆయన ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. అందులో ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. 2025 వర్షాకాల సమావేశాల మొదటి రోజునే ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇప్పుడు రాజ్యసభకు కొత్త సభాపతి ఎవరు? సభ కార్యకలాపాలు ఎలా కొనసాగుతాయి? ఇలాంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారతదేశ ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎలా జరుగుతుంది? భారత రాజ్యాంగంలో ఈ ఎన్నికకు సంబంధించిన నిబంధనలు ఏమిటి?



## కోసేస్తాం.. నరికేస్తాం.. అంటే...
# చేతులు కట్టుకుని కూర్చోం..

వైకాపావాళ్ల తాటాకు చప్పుళ్లకు బెదిరేవాళ్లెవరూ లేరిక్కడ

జనసేన బలోపేతానికి కార్యాచరణ.. కూటమిలోని మూడు పార్టీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, తమ పార్టీ తరఫున ఎక్కడైనా సమస్యలుంటే వ్యక్తిగతంగా చొరవ తీసుకుని పరిష్కరిస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో జనసేన బలోపేతానికి చర్యలు చేపట్టబోతున్నారా? అనే ప్రశ్నకు.. 'ఆగస్టు 15 తర్వాత కార్యాచరణ ప్రారంభిస్తాం' అని బదులిచ్చారు.

## సినిమాలు చేస్తున్నానని నన్ను విమర్శిస్తారా?

### వాళ్లలా నాకు పత్రికలు, టీవీలు, సిమెంట్ ఫ్యాక్టరీలు, బినామీ వ్యాపారాలు లేవు
### వైకాపా నేతలపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మండిపాటు



**అమరావతి:** 'వైకాపా నాయకులు కోసేస్తాం, నరికేస్తాం అంటే ఇక్కడెవరూ చేతులు కట్టుకుని కూర్చోరు కదా! అలా మాట్లాడడం, బెదిరించడం వాళ్ల నైజం.. అవన్నీ ఎదుర్కొని నిలబడ్డాం కాబట్టే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగాం. వాళ్లవన్నీ తాటాకు చప్పుళ్లు' అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వైకాపా నాయకులు మద్య నిషేధం చేస్తామని అధికారంలోకి వచ్చి.. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు దోచుకున్నారని, కల్తీ మద్యంతో అనేకమంది బతుకుల్ని ఛిద్రం చేశారని ధ్వజమెత్తారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కేసులు హఠాత్తుగా పెరగడానికి కల్తీ మద్యమే కారణమని వివరించారు. తాను నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా విడుదల సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. వైకాపా నాయకులకు అబద్ధాలు చెప్పడం, దబాయించడం అలవాటుగా మారిపోయిందని మండి పడ్డారు. 'దబాయిస్తే భయపడిపోతారనుకుంటున్నారు. వ్యవస్థలు, వాటిని రక్షించే వ్యక్తులు బతికే ఉన్నారని గుర్తుపెట్టుకోవాలి' అని పేర్కొన్నారు.

**వైకాపా నాయకుల్లా నాకు దొంగ కంపెనీల్లేవు...** పవన్ కల్యాణ్‌కు సినిమాల మీదున్న శ్రద్ధ, పరిపాలనపై లేదన్న వైకాపా నాయకుల విమర్శలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. 'వాళ్లు మాత్రం పత్రికలు, టీవీలు, బోలెడు బినామీ కంపెనీలు నడుపుతారు. వ్యాపారాలు చేస్తారు. అనేక ఆదాయమార్గాలు పెట్టుకుంటారు. నేను సినిమాలు మానేయాలా? వాళ్లను సిమెంట్ ఫ్యాక్టరీలు, వ్యాపారాలు మూసేయమనండి. నేను సినిమా షూటింగ్‌లు చేయడమే కనిపిస్తుంది తప్ప, వాళ్లు చేసేది కనిపించదు' అని ధ్వజమెత్తారు. 'వాళ్లలా నాకు ఆస్తులు, స్థిరాస్తి వ్యాపారాల్లో పెట్టుబడులు లేవు. తప్పనిసరి పరిస్థితుల్లో సినిమాలు చేస్తున్నాను. ఈ మూడు సినిమాలు కూడా ఎన్నికల ముందే పూర్తయ్యేవి. కానీ రాజకీయ పరిణామాలు మారిపోవడం వల్ల సమయం కుదరలేదు' అని తెలిపారు.

**రాజకీయాలు, సినిమాలు బ్యాలెన్స్ చేయలేకపోయా...** 'రాజకీయాలు, సినిమాలు.. ఎన్నికల ముందు బ్యాలెన్స్ చేయలేకపోయాను. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు నెలల వరకు నాకు ఊపిరి సలపలేదు. అప్పగించిన ప్రభుత్వశాఖలపై అవగాహన పెంచుకోవడం, అధికారులను సమన్వయం ..2వ పేజీలో



# క్వార్ట్జ్
## దోచేసిన కాకాణి, అనిల్‌కుమార్



- అక్రమ మైనింగ్‌తో అడ్డంగా దొరికిన మాజీ మంత్రులు
- రుస్తుం మైన్స్‌లో తవ్వి రూ.వందల కోట్ల ఖనిజం దోపిడీ
- ఎగుమతిదార్లను బెదిరించి, భారీగా వసూలు చేయించిన అనిల్
- మాజీ మంత్రుల ముఖ్య అనుచరుడు శ్రీకాంత్‌రెడ్డి వాంగ్మూలం

**అమరావతి :** వైకాపా ప్రభుత్వ హయాంలో పలువురు అమాత్యులు అధికారమే అండగా చెలరేగిపోయారు. సహజవనరుల్ని చెరబట్టి, అందినకాడికి దోచేశారు. అదే కోవలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోనూ అప్పట్లో మంత్రులుగా ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్ ఇలాగే ఇష్టారాజ్యంగా దోపిడీకి తెగబడ్డారు. రూ.వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ ఖనిజాన్ని అనుమతుల్లేకుండా తవ్వేసి, విదేశాలకు ఎగుమతి చేసిన కేసులో వీరిద్దరూ అడ్డంగా దొరికిపోయారు. క్వార్ట్జ్ తవ్వకాల్లో నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలు వినియోగించడం, అభ్యంతరం వ్యక్తం చేసిన గిరిజనులపై బెదిరింపులకు తెగబడటం వంటి అరాచకాలకూ పాల్పడ్డారు. అనిల్‌కుమార్ యాదవ్ క్వార్ట్జ్ అక్రమ రవాణా, ఎగుమతులతో



పాటు, ఇతర ఎగుమతిదారుల్ని బెదిరించి టన్నుకు రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకు మామూళ్లు వసూలు చేయించారు. కాకాణి, అనిల్‌కుమార్ యాదవ్‌ల వ్యాపార, ఆర్థిక వ్యవహారాల్లో కీలక పాత్రధారి, వారితో ..2వ పేజీలో

# కోసేస్తాం.. నరికేస్తాం.. అంటే చేతులు కట్టుకుని కూర్చోం

**(మొదటిపేజి తరువాయి)** చేసుకోవడానికే సరిపోయింది. అప్పటికే చాలావరకు చేసిన 'హరి హర వీరమల్లు' 20 రోజుల షూటింగ్‌తో పూర్తవుతుందని మా వాళ్లు చెప్పారు. పరిపాలనకు ఇబ్బంది లేకుండా రోజులో రెండు గంటలే షూటింగ్‌లో పాల్గొన్నా. ఆదివారం పూర్తిగా హాజరయ్యేవాణ్ని. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆంధ్రప్రదేశ్‌లో చేసిన మొదటి సినిమా ఇది' అని తెలిపారు.

**టికెట్ ధర పెంపు దస్త్రాన్ని సీఎంకు నేనే పంపాను ...** 'వైకాపా ప్రభుత్వం నాపై కక్షతో భీమ్లా నాయక్ సినిమా టికెట్ ధర పెంచేందుకు అనుమతినివ్వలేదు. అయినా నేను అడగలేదు. ఇప్పుడు హరిహర వీరమల్లు టికెట్ ధర పెంచేందుకు అనుమతిచ్చిన తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబులకు కృతజ్ఞతలు. ఇక్కడ సినిమాటోగ్రఫీ శాఖ మా పార్టీ మంత్రి దగ్గరే ఉన్నందున.. టికెట్ ధర పెంపు దస్త్రాన్ని ఆయనకు కాకుండా నేరుగా ముఖ్యమంత్రి వద్దకు నేనే పంపాను. ఆయన నుంచే అనుమతి వచ్చింది. ఇతర సినిమాలకు ఇచ్చినట్లే నాకూ అనుమతిచ్చారు' అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.



**సాయం చేయాలనే చెప్పులు పంపా...** 'నాకు పేరొస్తుందనో, మరో కారణంతోనో గిరిజనులకు చెప్పులు పంపలేదు. గిరిజన ప్రాంతాల పర్యటనకు వెళ్లినప్పుడు నడుస్తుంటే నా చెప్పులు జారిపోయాయి. నేను చెప్పులు వేసుకునే నడవడానికి అంత కష్టపడుతుంటే.. పెద్ద వయసు వాళ్లు చెప్పులు లేకుండా నడుస్తుండడం చూసి ఇబ్బంది అనిపించింది. సాటి మనిషికి సాయం చేయాలన్న ఉద్దేశంతో చెప్పులు పంపాను' అని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలన్నది తన ఉద్దేశమన్నారు.

**ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోంది...** 'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చాలా సమర్థంగా, అద్భుతంగా పనిచేస్తోంది. మొ దటి తారీఖున జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నప్పు డు.. అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగు లకు సకాలంలో జీతాలు, పింఛన్లు ఇస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేశాం. 20-30 ఇళ్లున్న గ్రామాలకూ రోడ్లు వేయిం చగలుగుతున్నాం. భారీగా పెట్టుబడులు తెస్తున్నాం. క్వాంటం వ్యాలీ ఏర్పాటు వంటి చర్యల వల్ల ఫలితాలు ఇప్పటికిప్పుడు తెలియకపోవచ్చు. కానీ వచ్చే 10-15 సంవత్సరాల్లో వాటి ఫలితాలు తెలుస్తాయి' అని ఆయన పేర్కొన్నారు.

# కాలువలకు నీటిని విడుదల చేయండి

**(మొదటిపేజి తరువాయి)** సర్టిఫికేషన్‌కు త్వరలో టాటాతో ఒప్పందం చేసుకోవాలి. ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా జపాన్, తైవాన్ తదితర దేశాలకు ఉత్పత్తుల్ని ఎగుమతి చేయాలి. మొబైల్ రైతుబజార్లను అపార్ట్‌మెంట్లు, గృహ సముదాయాల వద్దకు పంపేలా 30 రోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయండి. వర్షాలను బట్టి ముందే పంటలు వేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. దీంతో తుపానులు, భారీవర్షాల కారణంగా పంటనష్టాన్ని నివారించవచ్చు మత్స్య సంపద ఎక్కువగా ఎక్కడ దొరుకుతుందో మత్స్యకారులకు యాప్ ద్వారా తెలియజేయాలి.

### ఏపీలో జిల్లాలు, మండలాల పేర్ల మార్పులపై

# మంత్రివర్గ ఉపసంఘం

**(మొదటిపేజి తరువాయి)** జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సరిహద్దులు నిర్ణయించాలని ఆదేశించింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ, సీసీఎల్ఏకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# స్థిరాస్తి రంగానికి ఊతం

**(మొదటిపేజి తరువాయి)** మధ్య జరిగే ఒప్పందాల (ఫ్లాట్లు, పాట్ల కేటాయింపుల నిష్పత్తి, ఇతర షరతులు)ను అనుసరించి 1% నుంచి 4% వరకు స్టాంపు డ్యూటీ కింద వసూలు



చేస్తున్నారు. సేల్ కం జీపీఏ విధానంలో భూ యజమాని నుంచి పొందిన ఆస్తి విలువను బట్టి 5% వరకూ స్టాంపు డ్యూటీని చెల్లించాల్సి వచ్చేది. వైకాపా పాలనలో 2021లో ఇచ్చిన ఉత్తర్వుల్ని అనుసరించి వసూళ్లు సాగుతున్నాయి. దీనివల్ల ఆర్థిక భారం పెరిగినట్లు నరెడ్కో, క్రెడాయ్‌ల నుంచి అందిన విజ్ఞప్తులకు కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ స్టాంపు డ్యూటీలను 1 శాతానికి పరిమితం చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి తాజాగా ఉత్తర్వులిచ్చారు.

## భారత్‌లో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎలా జరుగుతుంది.. అర్హులు ఎవరు?

ఉపరాష్ట్రపతి, రాజ్యసభ సభాపతి జగదీప్ ధన్‌ఖర్ సోమవారం అర్ధరాత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలు రాజీనామాకు దారి తీశాయి. ఆయన ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది



ముర్ముకు లేఖ రాశారు. అందులో ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. 2025 వర్షాకాల సమావేశాల మొదటి రోజునే ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇప్పుడు రాజ్యసభకు కొత్త సభాపతి ఎవరు? సభ కార్యకలాపాలు ఎలా కొనసాగుతాయి? ఇలాంటి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారతదేశ ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎలా జరుగుతుంది? భారత రాజ్యాంగంలో ఈ ఎన్నికకు సంబంధించిన నిబంధనలు ఏమిటి?

ఉపరాష్ట్రపతి ఎన్నికలో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు మాత్రమే పాల్గొంటారు. నామినేటెడ్ సభ్యులు కూడా ఓటు వేస్తారు. రాష్ట్రపతి ఎన్నికలో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు కాకుండా అన్ని రాష్ట్రాల శాసనసభల ఎమ్మెల్యేలు పాల్గొంటారు. ఉపరాష్ట్రపతి పదవికి ఉండాల్సిన అర్హతలు, ఈ పదవికి పోటీ చేసే విధానం వంటి విషయాల గురించి తెలుసుకుందాం..

భారత పౌరుడై ఉండాలి. వయసు 35 ఏళ్లు దాటి ఉండాలి.

రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక అవ్వడానికి అవసరమైన అన్ని అర్హతలు కలిగి ఉండాలి.

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి రూ.15 వేల రూపాయలు డిపాజిట్‌గా చెల్లించాలి. ఎన్నికలో ఓడిపోతే, లేదా కనీస ఓట్లు రాకుంటే ఈ మొత్తం తిరిగి రాదు.

**ఎన్నికల ప్రక్రియ...** ఉపరాష్ట్రపతి కావాలంటే, అభ్యర్థి కనీసం 20 మంది ఎంపీల మద్దతు, మరో 20 మంది ఎంపీల ఆమోదం చూపాలి. ఆ వ్యక్తి ఏ సభలో సభ్యుడు కాకూడదు. ఒకవేళ సభలో సభ్యుడు అయితే, రాజీనామా చేయాలి.

**ఓటింగ్ పద్ధతి...** ఉపరాష్ట్రపతి ఎన్నికలో లోక్‌సభ, రాజ్యసభల ఎంపీలు పాల్గొంటారు. రాజ్యసభలోని 245 మంది సభ్యులు, లోక్‌సభలోని 543 మంది సభ్యులు ఇందులో భాగం అవుతారు. రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు కూడా ఓటు వేస్తారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఒక ప్రత్యేక పద్ధతిలో జరుగుతుంది. దీనికి 'అనుపాత ప్రాతినిధ్య పద్ధతి' వర్తిస్తుంది. దీనిని ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ సిస్టమ్ అని కూడా అంటారు. ఓటింగ్ సమయంలో ప్రతి ఒక్కరు ఒకే ఓటు వేయాలి, కానీ తమ ప్రాధాన్యతను తెలపాలి. బ్యాలెట్ పేపర్‌పై తమ మొదటి ప్రాధాన్యతను 1 నంబర్, ఆ తర్వాత 2 నంబర్ ఇలా ప్రాధాన్యతను గుర్తించాలి.

**ఓట్ల లెక్కింపు ఎలా?..** ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉంది. ఇందులో కోటా నిర్ణయిస్తారు. సమాచారం ప్రకారం, ఓటు వేసిన సభ్యుల సంఖ్యను రెండుగా విభజిస్తారు. ఆ తర్వాత దానికి 1 కలుపుతారు. ఉదాహరణకు, ఉపరాష్ట్రపతి ఎన్నిక సమయంలో 798 మంది ఎంపీలు ఓటు వేశారు అనుకుందాం. దీన్ని 2 తో భాగించండి: 399. ఇప్పుడు దీనికి 1 కలుపితే 400 వస్తుంది. ఎన్నిక గెలవాలంటే ఒక అభ్యర్థికి 394 ఓట్లు రావడం తప్పనిసరి. ఓటింగ్ తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇందులో మొదటి ప్రాధాన్యత అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయో చూస్తారు. అతనికి నిర్ణీత ఓట్లకు సమానంగా, లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు వస్తే, అతన్ని విజేతగా ప్రకటిస్తారు. ఫలితం రాకుంటే ఈ ప్రక్రియను కొనసాగిస్తారు. అప్పుడు అతి తక్కువ ఓట్లు పొందిన అభ్యర్థిని ఎన్నిక పోటీ నుండి తొలగిస్తారు. కానీ అతనికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ఓట్లలో, రెండవ ప్రాధాన్యత ఎవరికి ఇచ్చారో చూస్తారు. ఆ తర్వాత రెండవ ప్రాధాన్యత ఓట్లను ఇతర అభ్యర్థుల ఖాతాలకు బదిలీ చేస్తారు. ఈ ఓట్లను బదిలీ చేసిన తర్వాత ఒక అభ్యర్థి ఓట్లు కోటా సంఖ్యకు సమానంగా లేదా అంతకంటే ఎక్కువ అయితే, ఆ అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. ఒక అభ్యర్థికి కోటాకు సమానమైన ఓట్లు వచ్చేవరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

# క్వార్ట్జ్ దోచేసిన కాకాణి, అనిల్‌కుమార్

**(మొదటిపేజి తరువాయి)** కలిసి ఈ దందాలో పాలుపంచుకున్న ముఖ్య అనుచరుడు బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో ఈ మొత్తం కుట్రను బయటపెట్టారు. పొదలకూరు మండలం తాటిపర్తి సమీపంలోని రుస్తుం మైన్స్‌లో క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలపై గనులశాఖ ఉప సంచాలకుడు బాలాజీనాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 16న కేసు నమోదైంది. కాకాణితో పాటు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా పోటీ చేసిన పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఆ పార్టీ నేతలు వాకాటి శివారెడ్డి, శ్రీనివాసులరెడ్డి సహా మరికొందరిని నిందితులుగా చేర్చారు. ఏ4గా ఉన్న కాకాణి సహా ఇప్పటి వరకు ఆరుగురు అరెస్టయ్యారు. ఏ12గా ఉన్న శ్రీకాంత్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఏ11 ఏనుగు శశిధర్‌రెడ్డి కూడా నెల్లూరు డీఎస్పీకి వాంగ్మూలమిచ్చారు. ఈ అక్రమ దందాలో అనిల్‌కుమార్‌కు కీలక పాత్ర ఉన్నట్టు తేలడంతో ఆయననూ త్వరలో నిందితుడిగా చేర్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అనుమతుల్లేకుండా తవ్వితే అందినంత దోచుకోవచ్చని..: క్వార్ట్జ్‌కు విదేశాల్లో మంచి డిమాండ్ ఉండటం, టన్నుకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ధర పలుకుతుండటంతో పొదలకూరు, సైదాపురం, గూడూరు ప్రాంతాల్లో తవ్వకాలు జరపాలని కాకాణి, అనిల్‌కుమార్ యాదవ్ బృందం ప్రణాళిక రచించింది. అనుమతులు తీసుకుని తవ్వితే లాభాలు తక్కువగా వస్తాయన్న ఉద్దేశంతో ఆ ప్రాంతాల్లో అప్పటికే గడువు ముగిసిన క్వారీలపై వారు కన్నేశారు. వాటిలో ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వేసి.. లాభాలు మూటగట్టుకోవాలని కుట్ర పన్నారు. శ్రీకాంత్‌రెడ్డిని తెరపైకి తెచ్చారు. పొదలకూరు మండలం తాటిపర్తి వద్ద లీజు గడువు ముగిసిన రుస్తుం మైన్స్‌లో తవ్వకాలు జరపాలని ముగ్గురూ నిర్ణయించారు. 2023 అక్టోబరు నుంచి తవ్వకాలు ప్రారంభించారు. క్వార్ట్జ్ తవ్వే బాధ్యతను వారి అనుచరులు వాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసులరెడ్డికి అప్పగించారు. ఎగుమతిదారులను బెదిరించి.. అనిల్‌కుమార్ అక్రమ వసూళ్లు: అనిల్‌కుమార్ యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి కలిసి 2022 నుంచే గూడూరు, వెంకటగిరి, చిల్లకూరు, సైదాపురం మండలాల్లో సిలికా శాండ్, క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ చేసేవారు. నెల్లూరు ఇస్కాన్ సిటీ ప్రాంతానికి చెందిన దువ్వూరు శ్రీకాంత్‌రెడ్డి (జిమ్ శ్రీకాంత్‌రెడ్డి) ద్వారా క్వార్ట్జ్‌ను విదేశాలకు ఎగుమతి చేయించారు. శ్రీకాంత్‌రెడ్డి అనుచరులు కె.దిలీప్‌రెడ్డి, పందిటి సాకేష్‌రెడ్డి ద్వారా క్వార్ట్జ్ ఎగుమతిదారుల నుంచి మామూళ్లు వసూలు చేశారు. ఎగుమతిదారులు ఏ గనుల నుంచి ఎన్ని లారీల క్వార్ట్జ్ తరలిస్తున్నారో తెలుసుకునేందుకు మస్తాన్, శ్యామ్ అనే ఇద్దర్ని నియమించుకున్నారు. వారిచ్చిన సమాచారం ఆధారంగా దిలీప్‌రెడ్డి, సాకేష్‌రెడ్డి.. ఎగుమతిదారులను బెదిరించేవారు. గ్రేడ్‌ను బట్టి టన్నుకు రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకు డబ్బులు ఇవ్వాలని, లేకపోతే ఆ వాహనాలను పోలీసులకు, గనులశాఖ అధికారులకు పట్టించి, కేసులు పెట్టిస్తామని బెదిరించేవారు. ఎగుమతిదారులు, లీజుల యజమానులకు అనుమతులు, మినరల్ డీలర్ లైసెన్సులు ఉన్నా, లేకపోయినా, గనులశాఖకు రాయల్టీ కట్టినా, కట్టకపోయినా.. ఈ ముఠాకు టన్నుకు రూ.7 వేల నుంచి రూ.10 వేల చొప్పున ఇవ్వాల్సిందే. ఈ ముఠాకు కప్పం కట్టాక, శ్రీకాంత్‌రెడ్డి ఓకే అంటేనే లారీలు హైవే మీదుగా చెన్నై పోర్టుకు వెళ్లేవి. రుస్తుం మైన్స్‌లో తవ్విన క్వార్ట్జ్‌ను తన భూమిలోనే డంప్ చేసేవారని తోడేరు మాజీ సర్పంచ్ ఏనుగు శశిధర్‌రెడ్డి ఈ నెల 18న పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. '2023 జనవరిలో తోడేరులో 3.90 ఎకరాలు కొనుగోలు చేసి, నా కుమారుడి పేరిట రిజిస్టర్ చేయించాను. 2023 అక్టోబరులో అప్పటి మంత్రి కాకాణి నన్ను పిలిపించారు. రుస్తుం మైన్స్‌లో క్వార్ట్జ్ తవ్వుతారని, ఆ ఖనిజాన్ని నిల్వ చేసి, గ్రేడింగ్ చేసేందుకు నీ భూమిని వాడుకుంటారని.. అందుకు ఎకరాకు రూ.25 వేల చొప్పున ఇస్తామని చెప్పారు. నాకు మినరల్ డీలర్ లైసెన్స్ లేనందున పోలీసులు, మైనింగ్ అధికారులు పట్టుకుంటారేమోనని సందేహం వ్యక్తం చేశాను. ఏమీ కాదని ఆయన భరోసా ఇచ్చారు. కాకాణి సమక్షంలో వాకాటి శ్రీనివాసులరెడ్డి నాకు అడ్వాన్స్‌గా రూ.50 వేలు ఇచ్చారు. శ్రీనివాసులరెడ్డితోపాటు, వాకాటి శివారెడ్డి, వేమిరెడ్డి అరవింద్‌కుమార్‌రెడ్డి, కాటంరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కొండా శివారెడ్డి, వారి మనుషులు టిప్పర్లతో క్వార్ట్జ్‌ను నా భూమిలో డంప్ చేసి, గ్రేడింగ్ చేయించి ఎక్స్‌పోర్ట్‌కు తీసుకెళ్లేవారు' అని పేర్కొన్నారు.

**శ్రీకాంత్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్...** క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా కేసులో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డికి గూడూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి సులోచన రాణి మంగళవారం 14 రోజుల రిమాండ్ విధించారు.

**మార్టూరు నుంచి పేలుడు పదార్థాలు...** రుస్తుం మైన్స్‌లో తవ్వి తీసిన క్వార్ట్జ్ ఖనిజాన్ని ఎక్కడ డంప్ చేయాలన్నదానిపై తోడేరు గ్రామంలోని కాకాణి ఇంట్లో సమాలోచనలు జరిగాయి. శ్రీకాంత్‌రెడ్డితో పాటు వాకాటి శ్రీనివాసులరెడ్డి, శివారెడ్డి దానిలో పాల్గొన్నారు. అదే గ్రామానికి చెందిన తన బంధువు ఏనుగు శశిధర్‌రెడ్డిని కాకాణి పిలిపించారు. నీ భూమిలో క్వార్ట్జ్ నిల్వ ఉంచి, అక్కడే గ్రేడ్ చేసి, ఎగుమతి చేస్తామని, దానికి ప్రతిఫలంగా నీకు ఎకరాకు రూ.25 వేల చొప్పున ఇస్తామని కాకాణి అతణ్ని ఒప్పించారు. మైన్‌లో బ్లాస్టింగ్ కోసం కుందేటి హనుమంతరావు అనే వ్యక్తి ద్వారా బాపట్ల జిల్లా మార్టూరు ప్రాంతం నుంచి పేలుడు పదార్థాలు తెప్పించారు. తవ్వితీసిన క్వార్ట్జ్‌ను చైనాకు ఎగుమతి చేశారు. ఈ వ్యవహారాలన్నీ పర్యవేక్షించినందుకు శ్రీకాంత్‌రెడ్డికి టన్నుకు రూ.వెయ్యి చొప్పున ఇచ్చారు.

# నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు..

### కూటమి సర్కార్ ప్రత్యేక ఏర్పాట్లు

ఎన్డీఏ కూటమి సర్కార్ నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడించారు. ఇందుకోసం గుంటూరు జిల్లాలో నాలుగు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పెట్టామన్నారు. దాదాపు 26 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంపెనీలు జాబ్ మేళాలో చెప్పిన ప్యాకేజీ ఒకటి జాయిన్..




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మెప్మా పీడి దుర్గా భాయ్, మాస్టర్ మైండ్స్ అధినేత మట్టుపల్లి మోహన్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన కోసం మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసామన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1400 మంది యువత ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తుందని వెల్లడించారు. ఇందుకోసం గుంటూరు జిల్లాలో నాలుగు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పెట్టామన్నారు. దాదాపు 26 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంపెనీలు జాబ్ మేళాలో చెప్పిన ప్యాకేజీ ఒకటి జాయిన్ అయినప్పుడు మరో ప్యాకేజీ చెపుతున్నారని నా దృష్టికి వచ్చిందని, కంపెనీల ప్రతినిధులు ఎవరూ అలాంటి విధానం పాటించవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

**ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్సీ, ఎస్టీ యువతకు పోటీ పరీక్షలపై శిక్షణ...** రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ, విశాఖ, తిరుపతి కేంద్రాల్లో శిక్షణ ఉంటుందని అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో.. వివిధ బ్యాంకుల పీవో పోస్టులకు, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సి), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తామని అన్నారు. అభ్యర్థుల నుంచి త్వరలోనే దరఖాస్తుల స్వీకరణ చేపడతామని ఆయన తెలిపారు.

# సగం ధరకే బంగారం అంటూ ప్రచారం.. ఎగబడి పెట్టుబడి పెట్టిన ప్రజలు.. కట్‌చేస్తే..

**మార్కెట్ ధరకంటే సగం ధరకే బంగారం అంటూ ప్రచారం చేసి.. అమాయక ప్రజల నుంచి ఓ ప్రజాప్రతినిధి రూ. నలభై లక్షలు తీసుకొని తిరిగి ఇవ్వని ఘటన గుంటూరు**




**జిల్లాలో వెలుగు చూసింది. తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేయగా వాళ్లను బ్లేడ్ బ్యాచ్‌తో అడ్డుతొలగిస్తానని బెదిరించినట్టు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు అందడంతో ఘటనపై కేసు నమెదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు.**

గుంటూరు కొత్తపేటకు చెందిన నాగదుర్గకు మూడు నెలల క్రితం పెదకాకాని ఎంపిటిసి గుల్జార్ పరిచయం అయింది. నాగదుర్గ సోదరుడు మోహన నరసింహాతో పాటు మరికొంత మందితో కూడా ఆమె పరిచయం పెంచుకుంది. కొద్దీ పాటి పరిచయంలో ఎన్నో విషయాలు చెప్పింది. వీటిల్లో అతి ముఖ్యమైనది మార్కెట్ ధరలో సగం ధరకే బంగారం ఇప్పిస్తానని చెప్పింది. అయితే మొదట గుల్జార్ మాటలను వీరంతా పెద్దగా పట్టించుకోలేదు. అయితే స్తానిక ప్రజా ప్రతినిధి కావడం అనేక మందితో పరిచయాలుండటంతో ఆమె వద్దకు వచ్చే పోయే వారి సంఖ్య అధికంగా ఉండేది. ఇదే క్రమంలో నాగదుర్గ ఆమె సోదరుడు మోహన్ నరసింహాతో మరింత పరిచయం పెరిగింది. ఈ క్రమంలోనే గుల్జార్ తన ఫోన్‌లో సగం ధరకే బంగారుం తీసుకున్న వారి ఫోటోలు, తేదీలు వారికి చూపించడం మొదలు పెట్టింది. తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ లాభం వస్తుందని ఆశ పెట్టింది. అయితే అందుకు ఒక కండీషన్ పెట్టింది. కనీసం ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పెడితేనే తక్కువ ధరకు బంగారం వస్తుందని చెప్పింది. అయితే అంత డబ్బులు లేకపోవడంతో నాగదుర్గ, ఆమె సోదరుడు మొదట పెట్టుబడి పెట్టేందుకు మొగ్గు చూపలేదు. అయితే గుల్జార్ హాడావుడి చూసి ఆశ కలిగిన నాగదుర్గ అక్కడా ఇక్కడా అప్పులు చేసి పది లక్షల రూపాయలు తెచ్చింది. అదే విధంగా మోమన్ కూడా మరోక ఐదు లక్షల రూపాయలు తెచ్చాడు. వీరితో పాటు మరికొంత మంది కలిసి మొత్తం నలభై లక్షల రూపాయల వరకూ ఎంపిటిసికి ముట్టజెప్పినట్లు బాధితులు తెలిపారు. అయితే మూడు నెలలు గడిచినా గల్జార్ బంగారం ఇవ్వలేదు. దీంతో అప్పులకు వడ్డీ పెరిగిపోవడంతో నాగదుర్గ, మోహన్లో ఆందోళన పెరిగిపోయింది. తమలాగే డబ్బులు కట్టిన వారందరితో మాట్లాడి గుల్జార్ వద్దకు వెళ్లి గట్టిగా నిలదీశారు. దీంతో ఆమె వీరిపై ఎదురు దాడికి దిగింది. మీ డబ్బులు మీకిస్తా కాని సమయం కావాలని చెప్పింది. లేదని మీరు గొడవ చేస్తే బ్లేడ్ బ్యాచ్‌తో అడ్డుతొలగిస్తానంటూ బాధితులను హెచ్చరించింది. దీంతో భయబ్రాంతులకు గురైన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కూడా కేసు నమోదు చేసేందుకు ముందుకు రాకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీని ఆశ్రయించారు. తమను మోసం చేసిన ఎంపిటిసిపై కేసు నమోదు చేసి తమ డబ్బులు తమకు ఇప్పించాలంటూ వేడుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఎస్పీ పోలీసులను ఆదేశించారు. ఈ తరహా మోసాలతో వస్తున్న వారి సంఖ్య అధికంగా ఉందని తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామంటే ఎవరూ నమ్మవద్దని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.

## శ్రీ నందీశ్వర స్వామికి విశేష పూజలు

**మహానంది జులై 22 సూర్య న్యూస్:** మహానందిలో శ్రీ కామేశ్వరి సహజ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానంలో త్రయోదశి పురస్కరించుకొని శ్రీ నందీశ్వర స్వామికి విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతిరాం బట్ ఆధ్వర్యంలో నందీశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజాదికాలాల్లో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించారు. ఆ తరువాత నందీశ్వరస్వామికి పంచామృతాలతోనూ పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రగుండంలోని శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించారు. నందీశ్వర స్వామికి నూతన వస్త్ర సమర్పణ, విశేష పుష్పార్చనలు చేశారు. చివరగా స్వామికి నివేదన సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ సుబ్బారెడ్డి, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## నేడే చిన్న గొట్టిగల్లు మండల...
## సర్వ సభ్య సమావేశం

**చిన్న గొట్టిగల్లు జూలై 22 సూర్య న్యూస్:** నేడే గురువారం చిన్నగొట్టిగల్లు మండల సర్వ సభ్య సమావేశం ను నిర్వహించినట్లు చిన్నగొట్టిగల్ ఎంపీడీవో గిడ్డయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన జరుగు సర్వసభ సమావేశ మునకు మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు జడ్పీటీసీ సభ్యులు మండల కో ఆప్షన్ నెంబర్ గ్రామ కార్యదర్శులు, సింగల్ విండో ప్రెసిడెంట్, తప్పక హాజరు కావాలని తెలిపారు. అంతేకాకుండా చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ శాఖ అధికారులు తమ శాఖ అధికారుల రికార్డులు తో సర్వ సభ్య సమావేశానికి హాజరుకావాలని లేని పక్షములోఆ శాఖ అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



## పిఎసిఎస్ సందర్శించి తనిఖీ చేసిన
## సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ

**మిర్యాలగూడ జులై 22 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని పి ఎ సి ఎస్ ను సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క సొసైటీ వారు స్టాక్ బోర్డు,స్టాక్ రిజిస్టర్ తప్పకుండా నమోదు చేయాలి. రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని రైతులకు యూరియాను ఇవ్వాలని కోరారు. రైతులతో మాట్లాడుతూ యూరియా కొరత ఎక్కడ లేదని యూరియా సరిపోను ఉందని తెలిపారు. యూరియా గురించి ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని సూచించారు. యూరియా ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మిర్యాలగూడ మండల వ్యవసాయ శాఖ అధికారి, ఇన్చార్జి ఎడిఎ డి. సైదానాయక్, మిర్యాలగూడ మండల తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి: ఎమ్మెల్యే గౌరు చరిత

**పాణ్యం జూలై 22సూర్య న్యూస్:** మండల పరిధిలో ని బలపననూరు గ్రామంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి,గ్రామ టిడిపి నాయకుడు యేలంపల్లె శివ శంకర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కూటమి ప్రభుత్వంతో నే రాష్ట్రాభివృద్ధి,సంక్షేమం సాధ్యమని,సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారు,కానీ ప్రజలు విశ్వసించారు గెలిపించారు అని ఆగస్టు నుంచి రాష్ట్రంలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ జయరామి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి,రంగా రమేష్, అమర సింహా రెడ్డి,రామ పుల్లా రెడ్డి,ఇతర మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్ పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదకరం

**వేంపల్లె జూలై 22సూర్య న్యూస్:** మైనర్ పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదకరమని, చట్ట రీత్యా నేరమని వేంపల్లి సీఐ నరసింహులు పేర్కొన్నారు. ఈ మేరకు సీఐ నరసింహులు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలకు సంకేతం, అతి వేగం ప్రాణాపాయం అంటూ పోస్టర్ లను విడుదల చేశారు. అనంతరం సీఐ నరసింహులు మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదకరమని, వారికి డ్రైవింగ్ పైన, ట్రాఫిక్ పైన అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు కూడా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ హెడ్ కానిస్టేబుల్ అన్వర్, హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా,కానిస్టేబుళ్లు కిరణ్ , మహమ్మద్ అలీ , శివ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సి హాస్టల్ విద్యార్థుల కొరకు దోమతెరలు పంపిణీ

**తాళ్ళపూడి జూలై 22 సూర్య న్యూస్ :** పది రోజుల క్రితం హాస్టల్ ఎంక్వయిరీ నిమిత్తం వెళ్ళినప్పుడు పిల్లలు తమకు దోమ తెరలు కావాలని తెలియ జేసినప్పుడు ఆరోజు ఉన్న ఏఎస్ఓ జోడాల వెంకట్ ఆర్ ఐ నాగ సునీత ఇద్దరూ కలిసి దోమ తెరలు ఇవ్వాలని తలచి ఏఎస్ఓ జోడాల వెంకట్ ఆర్ ఐ నాగ సునీత సీనియర్ అసిస్టెంట్ హరీష్ మరియు గ్రామ రెవెన్యూ సహాయకులు మనోహర్ నాని అందరూ కలిసి వెళ్లి 2000 రూపాయల విలువైన దోమ తెరలను పిల్లలకు అందించడం జరిగినది. ఎస్సి హాస్టల్ విద్యార్థులు వార్డెన్ మరియు కుక్ నైట్ వాచ్మెన్ వారందరూ చాలా సంతోషించి రెవెన్యూ సిబ్బంది అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసినారు.



# ప్రజల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టింది

**టిడిపి అధినేత చంద్రబాబుపై ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయి....కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం**

**కుందనగుర్తి గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు...రాష్ట్ర ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు,మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు**

**ఏపీ స్టేట్ బ్యూరో జూలై 22 సూర్య న్యూస్:** ప్రజల సంక్షేమం కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టిందని, పేద ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్న టిడిపి తోనే సాధ్యమని రాష్ట్ర ఆర్టీసీ రీజినల్ చైర్మన్, అనంతపురం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు, మాజీ జెడ్పిటిసి ల సంఘం జిల్లా అధ్యక్షుడు, కర్నూలు నియోజకవర్గ పరిశీలకులు ఏరూరు మీనాక్షి నాయుడు, చిప్పగిరి సీనియర్ మహిళ నాయకురాలు,ప్రస్తుత ఎంపీటీసీ ఎల్లంకి రజిని పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కుందనగుర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం , టిడిపి మండల కన్వీనర్ లాయర్ షేక్షావల్లి,ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గం పరిశీలకులు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు హాజరై ప్రతి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. వృద్ధులకు 4000 రూపాయల పింఛను, వికలాంగులకు 6000 పించను, సబ్సిడీ ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు ఇలాంటి అభివృద్ధి పనులన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమన్నారు. దీంతో ప్రభుత్వం చేపట్టిన తొలి సంవత్సరంలో సుపరిపాలన ఈ విధంగా ఉందని ప్రజలకు తెలియజేయడానికి కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఒకవేళ సంక్షేమ పథకాలు అందకుంటే తమ దృష్టికి తీసుకువస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా రాష్ట్ర ఆర్టీసీ రీజనల్ చైర్మన్, ఆలూరు పరిశీలకులు పూల నాగరాజును, మాజీ జెడ్పిటిసి ల సంఘం అధ్యక్షుడు మీనాక్షి నాయుడు ను, చిప్పగిరి ఎంపీటీసీ సభ్యురాలు ఎలంకి రజిని, వైస్ ఎంపీపీ బెల్డోన వెంకటేశులు, మాజీ మండల కన్వీనర్ భీమిలింగప్పను, మాజీ ఎంపీపీ సన్నప్పను, తదితర టిడిపి నాయకులను సర్పంచ్ కొండా పురుషోత్తం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వాగతం పలికి, శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. చంద్రబాబు నాయుడు ముందు ముందు ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెడతాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, తిమ్మప్ప, జనసేన నాయకులు చిరంజీవి,బంటనహాళ్ సర్పంచ్ సురేష్,సంఘాల భాస్కర్, మిరపకాయల చంద్ర, నీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, మాజీ ఎంపిటిసి నరసింహులు, జనార్ధన్ స్వామి, బోగేస్వమే, కొండ నెట్టప్ప, హేమాంజనేయులు, రామదుర్గం మాధవులు, కొండ శ్రీనివాసులు, కొండ రామాంజిని, చిన్న రెడ్డి, వెంకోబా, కేసరి రామాంజిని, కొండ మేఘనాథ్,కుందనగుర్తి గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## భూకబ్జా భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**బద్వేల్ జూలై 22 సూర్య న్యూస్** వైయస్సార్ కడప జిల్లా అట్లూరు మండలం మాడపూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మాడపూరు రెవిన్యూ పొలం ముత్తుకూరు-బద్వేలు ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో ఉన్న 1039 సర్వే నెంబరులో శనివారం రాత్రి జేసిబి, డోజర్లతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు కబ్జా రాయల్లు యత్నించారు. ఈ సమాచారాన్ని ప్రజలు ఇంచార్జ్ డిప్యూటీ తహసిల్దార్ శిరీష దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించి భూమిని పరిశీలించాలని ఆర్ఐ కు ఆదేశాలు జారీచేశారు. దీంతో ఆర్ ఐ వెంకటరమణ కబ్జా చేసిన భూమి వద్దకు వెళ్లి పనులను అడ్డుకున్నారు. 1039 సర్వేనెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమిని ఎవరైనా భూ ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సూచించారు. మంగళవారం వీఆర్వో దస్తగిరి ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.




## ఘనంగా గగ్గటూరు సర్పంచ్...
## సద్దల పద్మావతి జన్మదిన వేడుకలు

**నంద్యాల జులై 22 సూర్య న్యూస్:** గగ్గటూరు సర్పంచ్ సద్దల పద్మావతి జన్మదినం సందర్భంగా నంద్యాల సమీపంలో ఉన్నటువంటి జీవన్ జ్యోతి ధ్రుం తే బ్లైండ్ స్కూల్ లో వైసిపి నాయకులు హెల్పింగ్ %ద% సొసైటి అధ్యక్షులు సద్దల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్పంచ్ సద్దల పద్మావతి ఎవరు వచ్చినా గ్రామ ఆ సమస్యలు పరిష్కరిస్తున్నటు వంటి సర్పంచ్ రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఎందుకంటే పంచాయతీ నిధులతో సొంత నిధులతో వ్యవస్థలో కూడా అందరికీ మంచిగా ఉంటూ పేద ప్రజలకు అండగా ఉంటున్నటు వంటి సర్పంచ్ పద్మావతి కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు తెలిపారు.







## వాడపల్లిలో భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు

**ఆత్రేయపురం జూలై 22 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతి శనివారం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారు. సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం బయటకు వెళ్లే మార్గంలో ఎస్కలేటర్ యంత్రం ఏర్పాటును మంగళవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు పర్యవేక్షించారు. భక్తులు ఎవరు ఎటువంటి ఇబ్బంది పడకూడదని సిబ్బందికి సూచించారు.



## ఘనంగా ప్రారంభమైన....
## తితిదే ధార్మిక కార్యక్రమాలు

**కొత్తపల్లి జులై22సూర్య న్యూస్:** భక్తిలేనిది జ్ఞానం కలుగదని, మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తి భక్తి భావనను అలవరచుకోవాలని, జ్ఞానానికి మించిన సంపద ఈ సృష్టిలో ఏమీ లేదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి మండలం, నందికుంట గ్రామంలోని శ్రీ నందీశ్వర స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాల సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తిరాజదాస్ శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైరెడ్డి నిత్యలక్ష్మి, నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు టి.మధుసూదన్ రెడ్డి, స్థానిక అర్చకులు బాణాల లక్ష్మీనారాయణాచార్యులు, భజన బృందం సభ్యులు నారాయణ, శివన్న, పుల్లయ్య, దత్తు శివన్న, మహేష్, ప్రవీణ్, హేమంత్ సాయి, బాణ రామిరెడ్డి,, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, చిట్టెన్న, మేడం శ్రీనివాసులు, కొమ్ము వెంకటేశ్వర్లు, శ్రీనివాస రెడ్డితో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభం సందర్భంగా గ్రామంలో హరినామ సంకీర్తన నిర్వహించారు.




# బోయకొండలో సిబ్బంది చేతివాటం..!

**పర్యవేక్షణాధికారుల నిర్లక్ష్యం..?**

**చౌడేపల్లి జులై 22 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం, బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు సిబ్బంది చేతివాటం చూపించి, అధికారుల కళ్ళుగప్పి దోచుకుంటున్నారు. అమ్మవారికి జంతుబలులు ఇవ్వడం ప్రధానం, ఐతే ఆంధ్రప్రదేశ్ నుండినే కాకుండా అటు కర్ణాటక, ఇటు తమిళనాడు, దక్షిణ భారత దేశం నుండి ఆది, మంగళ, బుధ, గురు వారాల్లో జంతుబలులు సమర్పిస్తూ, తమ కోరికలు తీర్చాలని, అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటుంటారు. గతం లో ఇక్కడ పెద్దబోగం, చిన్న బోగం అంటూ ఏర్పాటు చేసి ప్రస్తుతం కూడా వాటిని టెండర ద్వారా వేలం వేయడం జరిగింది. అంటే అమ్మవారికి మొక్కులు తీర్చుకొనేవారు అమ్మవారికి సమర్పించే జంతుబలులకు సంబందించి, శుభ్రంచేయడానికి, తలలను అమ్ముకోవడానికి వేలం ద్వారాపాట జరిగినది, అక్కడ వేలం పాటదారులు వారి నిబంధనల ప్రకారం చిన్నభోగము, పెద్దభోగము శుభ్రపరచడం, తలలు వేలం వేసుకుంటున్నారు. ఐతే 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి పెద్దబోగమూ, చిన్నభోగము అమ్మవారి మొక్కలు చెల్లించడానికి వచ్చిన వాటినుండి అమ్మవారి కి ఆదాయం కొరకు, అలాగే ప్రతిరోజు ఎన్ని బలులు సమర్పించారనే సంఖ్య ఖచ్చితంగా ఉండాలని, ప్రతి చిన్నభోగము, పెద్దభోగము కు రెండూవందల రూపాయలు టికెట్టు ఏర్పాటు చేసి, అందులో రశీదులను రెండుగా చేస్తూ ఒకటి భక్తులకు ఇచ్చేవిధముగా, రెండవది దేవస్థానం కు ఉండే విధముగా ఏర్పాటు చేశారు. ఐతే మొదట్లో సవ్యంగా జరిగిన వ్యవహారం, రానురాను రెండు రశీదులు కూడా భక్తులకు ఇచ్చి అక్కడ పనిచేస్తున్నటువంటి సిబ్బంది తమ జేబులు నింపుకునేవారు. పర్యవేక్షణ అధికారులు వచ్చి రశీదు పుస్తకాలు పరిశీలించకుండా ఎన్నివచ్చాయి, ఎఃత వసూలు అయ్యిందని అడిగి వెళ్ళేవాళ్ళు, ఇదే అదునుగా భావించి దేవస్థానం నందు పనిచేస్తున్నటువంటి సిబ్బంది ఆరుగురు విద్వాన్ నాగముని, సోమశేఖర్ రాజు, హరిప్రసాద్, మునిశేఖర్, గంగరాజు, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు ఈ సొమ్మును స్వాహా చేసినట్లు తెలిసినది. జులై నెలలో రికారడలు, రశీదు పుస్తకాలు పరిశీలన చేయగా నలబై ఏడువేల రెండువందల రూపాయలు తేడాలున్నాయని, మొదటి నుండి పరిశీలించిన యడల ఇంకా బయట పడే అవకాశం ఉందని ఆలయ కార్యనిర్వాహణాధికారి, మరియు ఉపకమీషనర్ ఏకాంబరం తెలియజేశారు. ఈ విషయం పైన ఆయన దేవాదాయ కమీషనర్ కు పిర్యాదు చేసి, కమీషనర్ వారి ఆదేశానుసారం, చౌడేపల్లి పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు శాశ్వత ఉద్యోగికి మెమో ఇవ్వడం జరిగిందని, కాంట్రాక్టు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు ఈఓ తెలిపారు. బోయకొండ గంగమ్మ దేవస్థానం లో ప్రతి విభాగంలో వాళ్ళకు తోచిన విధముగా అవినీతి జరుగుతున్నట్లు, సదరు విభాగాల్లో పర్యవేక్షణ కరువైనట్లు కళ్ళకు కట్టినట్లు తెలుస్తుంది. కావున ఉన్నతాధికారులు తక్షణమే విజిలెన్స్ విచారణ చేయించి బాద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అట్లు తీసుకోని యడల ఇటువంటి సంఘటనలు పునరావృత్తం అవుతాయని, భక్తులు కోరుకుంటున్నారు.



సూర్య
బుధవారం 23 జూలై, 2025

## వాడపల్లి వెంకన్నకు భక్తులు విరాళం

**ఆత్రేయపురం జూలై 22 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. అనంతరం స్వామివారి దర్శించుకుని ఆ వెంకటేశ్వర స్వామి ఆల అన్నదాన అభివృద్ధికి భారీ విరాళాలు అందజేస్తున్నారు. రావులపాలెం మండలం, కొమ్మరాజులంక గ్రామం కర్రీ వెంకటరెడ్డి , ఆదిలక్ష్మి దంపతులు ఇద్దరు కలిసి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు 25,116 రూపాయలు విరాళం అందజేయగా, రాజోలు మండలం,పోదలాడ పల్లపోతు నాగేశ్వరరావు, కళావతి దంపతులు వారి కుటుంబ సభ్యులు 25,016/-రూ, వెంకటేశ్వర స్వామి వారి వకుళమాత అన్నదానం భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆల్ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ఇబ్బంది చిత్రపటం అందజేశారు.





### మహిళలు శక్తి కరణ కార్యక్రమాల్లో

## భాగస్వామ్యం కావాలి

**పాణ్యం జూలై 22 సూర్య న్యూస్:** మహిళలు శక్తి కరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ కోరినట్లు ఆర్జీఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ నంద్యాలలో మహిళా శక్తి కరణ సెల్ ద్వారా ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్ నిర్వహించిన మహిళల హక్కులు, సంక్షేమం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆర్జీఎం ఇంజనీరింగ్ విద్యార్థినీలు, అధ్యాపకులు పాల్గొన్నారన్నారు. సదస్సులో మహిళల హెల్ప్ లైన్లు, ప్రభుత్వ పథకాలు, మహిళా సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై విద్యార్థినీలు అవగాహన పొందారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏ ఎస్ పి జావలి ఆల్ఫాన్స్, అధ్యాపకులు శాంతల, శ్వేత, శక్తీకరణ సెల్ కోఆర్డినేటర్ హరిత విద్యార్థినిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## విలువలతో కూడిన విద్య... విద్యార్థులకు అవసరం: కల్లూరావు

**హిందూపురంజూలై 22సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని నింకంపల్లి రోడ్డు లోని విద్యారణ్య అవాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ లొ జరిగిన అవగాహన సదస్సులో



బొంబాయి హై కోర్టు అడ్వకేట్ డాక్టర్ పి. కల్లూరావు విద్యార్థులకు విద్యకు సంబందించిన అనేక విషయాలు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి చిరంజీవులు విద్యతో పాటు క్రమశిక్షణ విలువలు పెంపొందించుకోవాలని అదేవిదంగా తల్లితండ్రులను గురువులను పూజించాలని తెలిపారు. పరోపకారం సేవభావంతొ విద్యార్థులు రానించాలని కోరారు. విద్యావంతులు అన్ని చోట్ల పూజింపబడతారని వివరించారు. విద్య వినయే సంపన్నే బ్రహ్మహనే గని హస్తిని చిన్ని నాటి అలవాట్లు చిరుకాలముంటాయని సమాజానికి విద్యార్థులు సేవలు అందించి అభివృద్ధికి రావాలనికోరారు. ఈ సందర్భంగా కల్లురావు కు విద్యారణ్య ఆవాస పాఠశాల వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లొ అనురాధ రత్నయ్య కరె రమేష్ దేవాంగం శంకరప్ప ప్రధానా చార్యులు ఆనందకుమార్ ఆచార్య బృందం పాల్గొన్నారు.

### ఎన్‌టీఆర్ జిల్లాకు మరిన్ని పీఎం-శ్రీ పాఠశాలలు

## మంజూరు చేయాలి

**లోక్‌సభలో కేంద్రాన్ని కోరిన ఎంపీ కేశినేని శివనాథ్**

**ఎన్టీఆర్ బ్యూరో జూలై 22 సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (PMSHRI) పథకం కింద ఎన్టీఆర్ జిల్లాకి పీఎం-శ్రీ పాఠశాలల కేటాయింపు చాలా తక్కువగా వున్న అంశాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోక్ సభలో మంగళవారం ప్రస్తావించారు. రూల్ నెంబర్ 377 కింద (Laid on the table) ఎన్టీఆర్ జిల్లాకు పీఎం-శ్రీ పాఠశాలల కేటాయింపుపై పునః సమీక్షించించి, మరిన్ని పాఠశాలల మంజూరు చేయాలనే అంశాన్ని లేవనెత్తారు. పీఎం-శ్రీ పాఠశాలల ఎంపికలో ఎన్‌టిఆర్ జిల్లాకు తక్కువ ప్రాతినిధ్యం దక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశలలో జిల్లాలో మొత్తం 827 పాఠశాలలను బెంచ్‌మార్క్ చేసినప్పటికీ, వాటిలో 550 పాఠశాలలు అర్హత ప్రమాణాలను చేరుకున్నప్పటికీ, కేవలం 27 పాఠశాలలకే ఆమోదం లభించిందని చెప్పారు. ఈ ఎంపిక శాతం కేవలం 4.9% గా ఉండడం రాష్ట్రంలోనే అత్యల్పం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 62 పాఠశాలలను కేంద్రానికి సిఫారసు చేసినప్పటికీ, వాటిలో 56% పైగా పాఠశాలలు తుది ఎంపికలోకి రాకపోవడం బాధకరమన్నారు. జిల్లాలో జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలు నడుస్తున్నాయనీ, విద్యా మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని గుర్తుచేస్తూ, ఎంపిక ప్రక్రియను పునఃసమీక్షించాలని, మరిన్ని పాఠశాలలను ఎన్‌టిఆర్ జిల్లాకు మంజూరు చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్రాన్ని కోరారు.



## కమ్యూనిటీ కాంటాక్ట్ కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

**44 టూ వీలర్స్, 4 ఆటోలు, రూ.25వేల విలువ గల మద్యం స్వాధీనం...సరైన ధ్రువ పత్రాలు చూపించి వాహనాలు తీసుకువెళ్లండి-డిఎస్పీ రవీందర్ రెడ్డి**

**మణుగూరు జూలై 22 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు పట్టణంలోని మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల భగత్ సింగ్ నగర్ లో డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కమ్యూనిటీ కాంటాక్ట్ అండ్ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ స్థానికులతో మాట్లాడుతూ అనుమానస్పదంగా ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన వారికి ఇండ్లు అద్దెకు ఇచ్చిన వారి గురించి పూర్తిగా వివరాలు తెలుసుకొని ఇండ్లు అద్దెకు ఇవ్వాలని సూచించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మణుగూరు ప్రాంతానికి వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వ్యక్తులు వస్తారని తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన వారు ఉపాధి ముసుగులో నిషేధిత గంజాయిని ఒడిస్సా రాష్ట్రాల నుండి తీసుకువచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. మత్తుకు బానిసైన వారు అసాంఘిక కార్యకలాపాలకు తెగబడతారని తెలియజేశారు. వారి వలన సన్మార్గంలో నడవాల్సిన యువత నిషేధిత గంజాయి మత్తులో జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమాన స్పదంగా ఎవరైనా కన్పించిన, నిషేధిత గంజాయి క్రయవిక్రయాలు చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా.. 100 డైల్ చేసిన పోలీసులు వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాని తెలిపారు. భగత్ సింగ్ నగర్ లో ఇంటింటికి తిరిగి వాహనాలు తనిఖీలు చేశారు. సరైన ధ్రువ పత్రాలు లేని 4 ఆటోలు, 44 ద్విచక్ర వాహనాలు, అధికార పార్టీకి చెందిన పట్టణ అధ్యక్షుడు నివాసంలో, మరో బెల్ట్ షాపులో అక్రమంగా నిల్వఉంచిన సుమారు రూ.25 వేల విలువ గల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ మీడియాకు తెలిపారు. వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువ పత్రాలు పోలీస్ స్టేషన్లో సమర్పించి మీ మీ వాహనాలు తీసుకుపోవచ్చునని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం, మణుగూరు సిఐలు అశోక్ రెడ్డి, నాగబాబు, ఎస్సైలు రంజిత్, సురేష్, మధుప్రసాద్, మనీషా, కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొన్నారు.



## కూటమితోనే అభివృద్ధి సాధ్యం

**:ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**నాయుడుపేట జూలై 22 సూర్య న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. మంగళవారం ఓజిలి మండలం అత్తివరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందాం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కనుమూరి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం వారికి పూల మాలలతో కర్పూర హారతులతో భాజా భజంతరిలతో పూల వర్షం కురిపిస్తే ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు తదుపరి సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమంతోపాటు అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఇది జీర్ణించుకోలేని వైసిపి నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. ఆగస్టు 15వ తారీకు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో గున్నం సేవా ట్రస్ట్ అధినేత గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి సర్పంచ్ సాలి రమణయ్య అనిల్ రెడ్డి అశోక్ ఏల్లు గురుతేజ మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల ధనంజయరెడ్డి ఫణి రెడ్డి బచ్చల రవీంద్రారెడ్డి, పురుషోత్తం రాజు ఎందోటి నారాయణరెడ్డి, డాక్టర్ దార అంకయ్య, జిల్లా మైనార్టీ సెల్ ఎస్కే ఖలీల్, మల్లికార్జున్ రెడ్డి, మంగళ పూరి ఫ్రాంక్లిన్ ,మస్తాన్ రెడ్డి, సుబ్బారావు, కమలాకర్ బాబు, కమలాకర్, ఈశ్వర్ రాజుఎపీవో చెన్నయ్య, ఎపీఎం పద్మ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు...

## ఉచితంగా కొర్రలు పంపిణీ

**వేంపల్లె జూలై 22 సూర్య న్యూస్ :** భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ ద్వారా షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక ద్వారా చిరుధాన్యాల సాగు పెంపొందించాలని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం వారు వేంపల్లి మండల పరిధిలోని రైతులకు కొర్రలు, సూర్యనంది అనే రకాన్ని 30 మందికి పైగా రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న వర్షాభావ పరిస్థితులు ప్రత్యామ్నాయ పంటలుగా కుర్రాగులు వేసుకోవడం వల్ల రైతులు సరైన ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. అలాగే ప్రవీణ్ కుమార్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఏపీ సీఎం ఎఫ్ వారు మాట్లాడుతూ చిరుధాన్యాలు మన ఆరోగ్యం జీవితంలో ముఖ్య భాగమని ,చిరుధాన్యాల సాగును ప్రకృతి వ్యవసాయం ద్వారా సులభతరంగా పండించవచ్చు అని మొదటగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించే రైతులు చిరుధాన్యాల సాగు చేయడం వలన సరైన ఫలితాలు ఉంటాయని చెప్పారు. డాక్టర్ కే సాయి, మహేశ్వరి మాట్లాడుతూ కొర్రలు రకాలు మరియు మేలైన యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయంలో పంట ఖర్చుల తగ్గింపు విధానాలపై శిక్షణా కార్యక్రమంలో రైతులు పెట్టుబడి తగ్గించి అధిక రాబడి చేపట్టేలా సలహాలను, సూచనలను వివరించారు.




## మండలంలో పలు ఎరువు దుకాణాల తనిఖీలు

**కొనుగోలు ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాల్సిందే - ఆర్డీవో భరత్ నాయక్**

**దేవనకొండ జూలై 22 సూర్య న్యూస్:** మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మంగళవారం పత్తికొండ (ఆర్డిఓ) భరత్ నాయక్, ఎంఆర్ఓ.రామాంజనేయులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు వాటి బిల్లు బుక్కు, స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు పరిశీలించారు. ప్రతి ఫర్టిలైజర్ షాప్ డీలర్లు ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అలాగే ప్రతి రైతు కు బిల్లు ఇవ్వాలని మరియు ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో (ఆర్ఐ) విజయ్ భాస్కర్, వీఆర్వో, (ఏఈఓ లు) రంగన్న, మల్లికార్జున, అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.





### సమాచార హక్కు చట్టంపై

## అవగాహన కార్యక్రమం

**యాడికి జులై 22 సూర్య న్యూస్ :** సమాచార హక్కు చట్టంపై యాడికి రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మంగళవారం అవగాహన కల్పించారు. సంత మార్కెట్లోని రైతు సేవా కేంద్రంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికారుల్లో పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడానికి సమాచార హక్కు చట్టం రూపొందించడం జరిగిందన్నారు. సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు, పౌరులకు వున్న హక్కును చట్టబద్ధం చేయడానికి కేంద్ర సమాచార కమీషనర్, రాష్ట్ర సమాచార కమీషన్ నెలకొల్పారని పేర్కొన్నారు. పౌరుడు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాల్సి వుంటుందన్నారు. అనంతరం వ్యవసాయశాఖలో అమలవుతున్న పథకాలపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారి రాంబాబు, యం. పీ. ఈ. ఓ నాగలక్ష్మి, రేష్మ, యాడికి గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బంగారు కుటుంబాలు మరియు మార్గదర్శుల ఎంపిక

**తాళ్ళపూడి జూలై 22 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో బంగారు కుటుంబాలను వెతికే క్రమంలో కొంతమంది వ్యక్తుల కుటుంబాలకు ఏ ఎస్ ఓ జోడాల వెంకట్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి అనురాధ మరియు సచివాలయ సిబ్బంది అందరూ కలిసి వెళ్లడం జరిగినది. పూరిగుడిసె లోనూ రేకుల షెడ్ల ఇంట్లో ఉన్నటువంటి పెంకె మహాలక్ష్మి మరియు విధుల సంధ్య వారిని వాళ్ళు ఇల్లు వద్ద కలుసుకొని వారికి ఏయే అవసరములు ఉన్నాయో తెలుసుకొని వారి అవసరాలను తీర్చే మార్గదర్శులను ఎంపిక చేసేందుకు గ్రామ సభ ద్వారా తీర్మానించి వారి గృహాలను సందర్శించినట్లు ప్రత్యేక అధికారి జోడాల వెంకట్ అన్నారు. మార్గదర్శులు గా మద్దిపాటి రమేష్, జ్యేష్ట శ్రీహరి, బురెడ్డి వాసు అనే వారిని అడగటం వారు తమ అనుమతి ను ఇవ్వడం జరిగినది అని అన్నారు. సెక్రటరీ అనురాధ మాట్లాడుతూ అనుమతి తెలియజేసిన అందరికీ ధన్యవాదములు తెలియజేశారు. వీరితో పాటు వి.ఆర్.ఓ లు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు, డిజిటల్ అసిస్టెంట్ లు, సర్వేయర్స్ అందరూ పాల్గొన్నారు .



## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**జగ్గయ్యపేట జూలై22 సూర్య న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు 8వ రోజు మంగళవారం సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవాధ్యక్షురాలు సోమోజు నాగమణి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల జీతాల పెంచాలని, కార్మికులు న్యాయబద్ధంగా చేస్తున్న సమ్మె న్యాయమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల, పారిశుధ్య కార్మికులు జీతాలు పెంపు పై నిర్ణయం తీసుకోవాలని మరియు వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కార్మికులు యూనియన్స్ తో చర్చలు జరిపి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ కీ కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు తల్లికీ వందనం పథకం మున్సిపల్ వర్కర్స్ కీ అమలు చేయాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంచాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ 62 సంవత్సరాలకు పెంచాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, ప్రజా సఘాల నాయకులు కోట కృష్ణ, ఆర్ శేషు, కోటా రవికుమార్, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, కాకనబోయిన లింగారావు, కాకనబోయిన వెంకటేశ్వరరావు, షేక్ మీరా సాహెబ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎలకమ్మ, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఘనంగా జాతీయ జెండా దినోత్సవం

**వేంపల్లె జూలై 22 సూర్య న్యూస్ :** స్థానిక తలిశెట్టి సుబ్రహ్మణ్యం బాలుర ఉన్నత పాఠశాల నందు జాతీయ జెండా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు శివ మునెమ్మ



ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 22 వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని, 1947 జూలై 22 నుంచి అధికారికంగా జాతీయ జెండాను భారత ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని తెలియజేశారు. జెండాలో ఉన్న మూడు రంగులు కాషాయం త్యాగానికి, తెలుపు శాంతికి, ముదురు ఆకుపచ్చ పాడిపంటలకి, మధ్య నీలపు రంగు, అశోక చక్రం ధర్మానికి సంకేతం అని పేర్కొన్నారు. ఈ దినం దేశ పౌరులలో దేశభక్తి, జాతీయ ఐక్యత, గర్వాన్ని పెంపొందిస్తుందని స్వాతంత్రంలో అమరులైన వారందరినీ స్మరణకు తెస్తుందని పేర్కొన్నారు. కావున ఇంతటి చరిత్ర గలిగిన జాతీయ జెండా మనందరి గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ జెండాను ప్రతి పౌరుడు గౌరవించి దాని ఖ్యాతిని, ప్రత్యేకతను ప్రపంచానికి తెలిసేలా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

# కరపత్రాల పంపిణీ

**సీతారామపురం జులై 22 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న తరుణంలో



ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీను సూచన ప్రకారం సీతారామపురం బస్టాండ్ సెంటర్ పరిధిలో ఇంటింటికి తిరగి ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి తెలియజేస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల టిడిపి తెలుగు యువత నాయకుడు పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), టిడిపి సీనియర్ నాయకుడు నెలటూరి జాషువా లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి జిల్లాలో మొట్టమొదటి స్థానంలో నిలపాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని అందరూ కొనియాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు షేక్ బాబు, జమ్మలమడుగు ఇబ్రాయిల్, తోట మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విద్యార్థి విభాగం నాయకుల చేతులలో

# బలైపోతున్న మహిళా విద్యార్థులు

**కర్నూలు జులై 22 సూర్య న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కర్నూలు నగరశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదురుగా NSUI ఒడిషా ప్రెసిడెంట్ ఉదిత్ ప్రధాన్ దిష్టి బొమ్మ




దహనం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు విభాగ కన్వీనర్ గేటు ఎర్రి స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్నటువంటి విద్యార్థి విభాగం NSUI లీడర్స్ యొక్క చేతులలో విశ్వవిద్యాలయాలలో ఉన్నటువంటి విద్యార్థులు అక్కడ ఉన్నటువంటి ప్రొఫెసర్స్ కూడా విద్యార్థి నాయకులకు సపోర్ట్ చేయడం కారణంగా ఒక అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఒడిస్సా విద్యార్థి విభాగం అధ్యక్షుడు అయినటువంటి ఉదిత్ ప్రధాన్ కూడా 19 సంవత్సరాలు ఉన్నటువంటి ఒక అమ్మాయిని భోజనానికిని తీసుకెళ్లి శీతల పానీయాలలో మత్తు పదార్థాలు కలిపి ఆ అమ్మాయి పై అఘాయిత్యం చేయడాని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తీవ్రంగా ఖండిస్తుంది. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి అనుసంధానంగా ఉన్నటువంటి విద్యార్థి విభాగాన్ని దాని యొక్క గుర్తింపును వెంటనే రద్దు చేయాలి. విద్యార్థి నాయకుల పేర్ల ముసుగులో విద్యార్థులపై అఘాయిత్యాలు చేస్తున్నటువంటి NSUI విద్యార్థి విభాగం నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కర్నూలు శాఖ నుంచి డిమాండ్ చేస్తున్నాం. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరిగేటువంటి రాహుల్ గాంధీ కార్యకర్తలను తయారు చేసుకోవడం మానేసి కామాంధులను తయారు చేస్తున్నటువంటి చర్యలకు శీతాకాలం పార్లమెంట్ సమావేశాలు సాక్షిగా రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కన్వీనర్ యుగంధర్, లోకేష్, పవన్, చంద్రశేఖర్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొనడం జరిగింది.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**సి.బెళగల్ జులై 22 సూర్య న్యూస్ :** మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు పోలం పిలుస్తుందని కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి





మల్లేష్ కుమార్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పత్తి మరియు కంది పంటలను పరిశీలించారు. రైతులకు ఒకే పంట కాకుండా అంతర పంటలు వేసుకోవాలని తెలియజేశారు. పత్తిలో రసం పిలిచే పురుగుల నివారణకు ఒక లీటర్ నీటికి 2 గ్రాముల అసిఫేట్ మరియు ఒక లీటర్ నీటికి మోనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రాముల థయోమిథాక్సామ్ అనే ద్రావణాన్ని,5 ఎం ఎల్ వేప కషాయం కలిపి పిచికారి చేసుకోవడం వల్ల పత్తి పంటలో రసం పిలిచే పురుగులు నివారించుకోవచ్చు అని తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన రైతులు వరి పంటకు (పంటల బీమా) ఈ నెల ఆఖరులోపల ఇన్సూరెన్స్ చేసుకోవాల్సింది తెలియజేశారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్షేత్ర స్థాయి పర్యటనలు దోహదం – ఒమ్మి రఘురామ్

## ఫైర్ స్టేషన్ ని సందర్శించిన వివేకానంద విద్యార్థులు

**జగ్గంపేట జూలై 22 సూర్య న్యూస్:** విద్యార్థులకు వ్యవస్థల పట్ల క్షేత్ర స్థాయి అవగాహన కల్పించడంలో భాగంగా ఈరోజు జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఫైర్ స్టేషన్ ని సందర్శించి అగ్నిమాపక వ్యవస్థ పనితీరు,నిర్వహణ గురించి అవగాహన కల్పించుకున్నారు. ఫైర్ స్టేషన్ అధికారి చల్లా అనిల్ కుమార్ విద్యార్థులకు పలు అంశాలను ప్రాక్టికల్ గా చేసి చూపించి అవగాహన కల్పించారు. విద్యార్థులు పలు ప్రశ్నలు అడిగి వారికి కలసిన అవగాహనను పొందినారు. ఫైర్ స్టేషన్ కి ఫైర్ జరిగినప్పుడు ఎలా సమాచారం వస్తుందో, వచ్చిన సమాచారాన్ని వారు ఏరకంగా స్పందిస్తారో, ప్రమాదం జరినప్పుడు 101 ఎలా పనిచేస్తుందో, ఫైర్ ఇంజిన్ పని చేసే విధానం అందులో ఉన్న వివిధ పరికరాలు తదితర విషయాలు,ప్రమాదకర వాయువులను ఎలా గుర్తించే విధానం మరియు వాటిని నియంత్రించే





విధానం, ఫైర్ ని నియంత్రించేటప్పుడు అనుసరించే ప్రోటోకాల్స్, అగ్ని ప్రమాదం జరగకుండా తీసుకునే ముందస్తు చర్యలు, జరిగిన తరువాత ఎలా నియంత్రించాలో తదితర ఎన్నో విషయాలు విద్యార్థులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ స్టడీ టూర్ ని విద్దేశించి సంస్థ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి, వ్యకిగత పరిమితికి, వ్యవస్థల పట్ల అవగాహనకు,సమాజం పట్ల వారి భాధ్యతను పెంచడానికి ఈ స్టడీ టూర్స్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. సహకరించిన ఫైర్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి కృత్ఞతలు తెలియజేసారు. ఈ పర్యటనలో వివేకానంద సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమయపాలన లేని...

# సచివాలయం ఉద్యోగులు..!

### పర్యవేక్షణ లేని మండల అధికారులు..?

**ఆలూరు జూలై 22 సూర్య న్యూస్ :** గ్రామలే దేశానికీ పట్టుకొమ్మలని ప్రజలకు గ్రామ స్థాయి పరిపాలన అందిస్తేనే గ్రామాలు పట్టణలు దేశం బాగుపడుతుందని కలలు కన్న



గాంధీ కలను నిజం చేయల్లన్న ఉదేశ్యం దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్టంలో వైసిపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయం వ్యవస్థను పేవేశ పెట్టి గ్రామస్తాయిలోనే ప్రజలకు పరిపాలన అందించారు. కాని ఇప్పుడు తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మండల స్థాయి అధికారులే మండల కార్యాలయానికి రావడని సమయపాలన పటిచడం లేదు ఇక గ్రామాలలో ఎప్పుడు పర్యటన చేస్తారని ప్రజలు చర్చిచ్చుకుంటున్నారు. మండలం లోని హత్తిబెళగల్ గ్రామం లో రెండు రోజులుగా ఉదయం 11 గంటలైన గ్రామ సచివాలయంలో ఒక్క ఉద్యోగి లేక పోగా సచివాలయం తలుపులు మూసి ఉండడంతో తమ సమస్యలతో వచ్చిన ప్రజలు వెనుకతిరిగి వెళ్లి పోతున్నారు.కాబ్బటి జిల్లా స్థాయి అధికారులు ఆలూరు మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండలంలో పర్యటన చేసి ప్రభుత్వ కార్యాలయంలో సమయపాలన పాటిచని అధికారులపై చర్యలు చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం ముమ్మరంగా

# శౌచాలయ మరమ్మత్తు పనులు

**హొళగుంద జూలై 22 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సుమారు 2వేల పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని హెడ్మాస్టర్ కబీర్



సాబ్ అన్నారు. అయితే ఇంత పెద్ద పాఠశాలకు విద్యార్థులకు శౌచాలయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని హెడ్మాస్టర్ కబీర్ సాబ్ ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల ఆవరణలో ఉన్న శౌచాలయాలకు, మరమ్మతు పనులను ప్రారంభించారు. అంతేకాకుండా శౌచాలయాలకు ప్రత్యేకంగా కుళాయి కనెక్షన్లు అమర్చి, నీటి సౌకర్యాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అంతేకాకుండా సెప్టిక్ ట్యాంకు నిర్మాణమును కూడా పూర్తి చేయించి బాలికలకు బాలురకు ఇద్దరికీ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. మరో వారం రోజులలోపు పనులను కోరితెగతిన చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గుత్తేదారు శాలి జీలాన్ తో కలిసి పనులు వేగవంతంగా ముగించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. గుత్తేదారు శాలి జీలన్ సైతం పనులు వేగవంతంగా ముగించేందుకు సత్వర చర్యలు చేపడుతున్నామన్నారు.

## ఘనంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్

# జన్మదిన వేడుకలు

**పామిడి జులై 22 సూర్య న్యూస్:** పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ జన్మదినం సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు



ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కి ఎవరు వచ్చినా మంచి ఆ సమస్యలు పరిష్కరిస్తున్నటువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు రావాలని కోరుకుంటున్నారు ఎందుకంటే పోలీసు వ్యవస్థలో కూడా అందరికీ మంచిగా ఉంటూ పేద ప్రజలకు అండగా ఉంటున్నటువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్కు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, బి. శ్రీనివాసులు రెడ్డి, జింకల సంజీవ, బి.మోహన్, కృష్ణ, యువ నాయకుడు వెంకీ,నాలుగో వార్డు రవి, శివశంకర్, వెల్డింగ్ బాబావలి,పురుషోత్తం, హమాలి గోపాల్ జనసేన పార్టీ నాయకులు జగదీష్, షేక్షావలి, వడ్డే రావు, కత్తిరిమల సుబ్బు కూటమి నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ప్రారంభం

**హిందూపురం జులై 22 సూర్య న్యూస్:** స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం లో అడ్వాన్స్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ను పోస్టర్ సూపర్డెంట్ యు.విజయకుమార్ మంగళవారం లాంచనంగా ప్రారంభించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని లక్ష్యం, సాంకేతికతను ఉపయోగించుకొని పోస్టల్ నెట్వర్క్ ఆధునికరించడం , గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ మౌలిక సదుపాయాలు బలోపేతం చేయడం , వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం , పోస్టల్ కార్య కలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలమని తెలియజేశారు, ఎప్పుడూ ఒకే చోట బహుళ సేవలను అందిస్తున్నామని వాటిలో మెయిల్స్ , పార్సల్ సేవలు, బ్యాంకింగ్, లైఫ్ ఇన్సూరెన్స్ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్, డిబిటి ,డిజిటల్ బ్యాంకింగ్, ఆధార్, పాస్పోర్ట్ , డాక్ నిరియత్కేంద్రాలు ఉన్నాయి. డాక్ నిరియత్ కేంద్రం ద్వారా స్థానిక వ్యవస్థ లకు లోకల్ టు గ్లోబల్ భావన కింద ప్రోత్సహిస్తున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ కింద టూల్ కిట్లను కూడా పోస్టల్ ద్వారా దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు, ఈ ఐటి 2.0 ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద పోస్టల్ నెట్వర్క్ అయిన ఇండియా పోస్ట్ గ్రామీణ ప్రాంతాల్లో దాన్ని డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా దేశం డిజిటల్ ఇండియా , వికసిత్ భారత గణనీయమైన సేవలు అందించగలుగుతామని తెలియజేశారు , అదేవిధంగా ఈ టెక్నాలజీ మొత్తం సత్య సాయి జిల్లా లో ఉన్న మొత్తం పోస్ట్ ఆఫీసులలో ఈ టెక్నాలజీ మంగళవారం ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ మల్లికార్జున,శ్రీనివాసరావు ,ఇన్స్పెక్టర్ విమల్ కుమార్, హెడ్ పోస్ట్ మాస్టర్ మార్కండేయ, బ్యాంకు మేనేజర్ మురళి , పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్షర మహిళ మండలి సభ్యులపై మెండుగా ఫైర్ బ్రాండ్ అశీస్సులు

### తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ లో వరించిన పదవులు..కృతజ్ఞతలు తెలిపిన రేణుక అక్షర మహిళ మండలి

**మణుగూరు జూలై 22 సూర్య న్యూస్ :** పట్టణంలో స్థానికంగా రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి పేరుతో అంబేద్కర్ సెంటర్లలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గురిజాల గోపి ఆధ్వర్యంలో కొంతమంది మహిళలు గ్రూప్ గా ఏర్పడి రేణుక అక్షర మహిళ మండలి సంస్థను స్థాపించారు. ఈ మహిళలు రేణుక క్యాంపు కార్యాలయం నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కష్టపడ్డ వారికే పదవులు వరిస్తాయని నానుడిచెప్పిన సూక్తి. అందుకే అక్షర మహిళ మండలి సభ్యులకు గురిజాల గోపి సారథ్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ లో పినపాక నియోజకవర్గ పదవులు వరించాయి. తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ లో పినపాక నియోజకవర్గ కన్వీనర్ గా అత్తర్సునిషా, కో-కన్వీనర్ గా కె వసంత, మణుగూరు మండలం కన్వీనర్ గా పూనెం సరోజ, కో- కన్వీనర్ గా బొడ్డు సుజాత గా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ చైర్మన్





ఎమ్.ఏ జలీల్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా నూతన భాద్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ మహిళ నాయకురాలు రేణుక క్యాంపు కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. అనంతరం గురిజాల గోపి మహిళలకు నియామక పత్రం అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్ప గుచ్చాలు అందించి శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ మాపై నమ్మకంతో బరువు బాధ్యతలు అప్పగించిన నేతలకు, పదవులు వచ్చే విధంగా కృషి చేసిన ఫైర్ బ్రాండ్ రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, చైర్మన్ జలీల్, జిల్లా కాంగ్రెస్ నేత గురిజాల గోపీలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కామ్రేడ్ అచ్చుతా నందన్‌కు ఘన నివాళి

### సిఐటియూ నాయకులు నారాయణ స్వామి

ఆలూరు జూలై 22 సూర్య న్యూస్ : సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ అచ్యుతానందన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటుఅని సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి హనుమంతు సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి అన్నారు సోమవారం ఆలూరు లోని జ్యోతిబసు భవనము లో కామ్రేడ్ అచ్యుతానందన్ ఫోటోకు



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాల వారసత్వానికి అచ్యుతానందన్ ఒక ముఖ్యమైన చిహ్నమని, కేరళ చరిత్రలో ఆయన జీవితం ఒక ముఖ్యమైన అధ్యాయమని తన జీవితంలో ప్రజల పక్షాన నిలబడి గళం విప్పాడని, మూడుసార్లు ప్రతిపక్ష నాయకునిగా, ఒకసారి ముఖ్యమంత్రిగా కేరళ ప్రజానీకానికి సేవలందించడంలో విశేష కృషి చేశారని అన్నారు .రైతాంగ పోరాటాలు చేయడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని పార్టీ లో ఎన్నో ఉదుదుడుకులు వచ్చిన తట్టుకొని జీవితంలో చివరి అంకం వరకు పార్టీకి విశేష సేవలు అందించిన మహోనుభావుడని అన్నారు. అచ్యుతానందన్ ఆశయ సాధనాల కోసం నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయడమే ఆయనకు ఘనమైన నివాళి అర్పించడం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కమిటీ నాయకులు మైనా ,కృష్ణ, ఈరన్న ,విటల్, గోవర్ధన్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్

## సమస్యను పరిష్కరించాలి

కాకినాడ బ్యూరో జూలై 22 సూర్య న్యూస్: కాకినాడ లో పి.ఆర్. ఒకేషనల్ కాలేజి లో అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టాలని అంబేద్కర్ ఎస్.సి నెంబర్-1 కళాశాల వసతి గృహాన్ని తక్షణమే ఓపెన్ చేయాలని కోరుతూ కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. డి.ఆర్. ఓ వారికి వినతి పత్రం అందించారు





పి.డి.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.సి, ఎస్.టీ, బీ. సీ, ఓ.సి పేద, మధ్యతరగతి విద్యార్థులకు చెందిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లు బకాయిలు విడుదల కాక పేదారి కుటుంబాలు పిల్లల చదువుల్ని నిలిపివేయాల్సిన పరిస్థితుల్లో ఉన్నారని తక్షణమే 6,400 కోట్ల రూపాయలు ఫీజులు బకాయిలు విడుదల చేయాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఎస్. సి, బి. సి, ఎస్.టీ వసతి గృహాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ బాలాచెరువు సెంటర్ వద్ద ఉన్న ఎస్. సి కళాశాల బాయ్స్ వసతి గృహాన్ని పది సంవత్సరాలు నుండి నిర్మాణం చేపట్టారని నేటికీ పూర్తి అయిన వసతి గృహాన్ని అధికారాలు ఇంకా ఓపెన్ చేయలేదని అన్నారు.దళిత, బడుగు, బలహీన పేద విద్యార్థులకు కాకినాడ లో సరైన హాస్టల్ సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. పి. ఆర్ ఒకేషనల్ జూనియర్ కాలేజి లో అదనపు తరగతి గదులు పూర్తి చేయక విద్యార్థులు నేలపై విద్యాభ్యాసం చేస్తారని తక్షణమే తరగతి గదులు నిర్మాణం పూర్తి చేయలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికలల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని విద్యార్థులకు విద్యను అందించే పద్ధతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ పోస్టులు భర్తీ చేయలని విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల దగ్గర నుండి అన్ని రకాల ఫీజులు దోపిడీని అరికట్టాలని జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ పథకాన్ని అమలు చేయాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి మూడు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్, కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం లో పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. విద్యార్థుల సమస్య పరిష్కరించ పోతే భవిష్యత్ లో రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు కె. నవీన్, ఎం. సాయి కిరణ్, ఎం. మూర్తి, మనోహర్, పి. బాల మణి కంఠ, ఎ. ఎస్. డి. ప్రసాద్, ఎం. భద్రం, వి. శ్రీనివాస్, ఏ. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్

## డి.ఈ. రమేష్ కుమార్

హిందూపురం జూలై 22సూర్య న్యూస్: స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలోని ముక్కిడిపేట నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. ముక్కిడిపేటలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని రోడ్లు కాలువలు నిర్మాణం చేపడతామని,



వార్డుల్లో ఉన్న ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డు ప్రజలకు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానున్న 92 కోట్ల రూపాయల్లో వార్డుల అభివృద్ధి దిశకు తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు అమర్ నాథ్, షఫీఉల్లా, అంజాద్, సనాఉల్లా, అల్లాబకాష్, జంషీర్ బాషా, అబూబకర్, డి.ఈ.ఈ. వాణి, ఏ.ఈ. ధీరజ్, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణంతో ఏర్పడ్డ గ్రామం

పాణ్యం జూలై 22 సూర్య న్యూస్: రాయలసీమలోని నంద్యాల జిల్లా లో గల పాణ్యం గ్రామం చాలామందికి తెలిసే ఉంటుంది.ఈ గ్రామమునకు పేరు వచ్చిన విధానము తెలుసు కొందాం చాలా ఏళ్ల క్రితం ఈ ప్రాంతాన్ని విష్ణువర్ధన రాజు పరిపాలించాడు.రాజ్య విస్తరణ కోసం యుద్ధంలో పాల్గొని కొన్ని సంవత్సరాల తర్వాత తిరిగి రాజ్యానికి వస్తాడు.రాజు రాత్రి వేళ తన భార్య అనుకొని నిద్రలో ఉన్నది తన కుమార్తె అని తెలియక పొరపాటున ఆమెపై చేయిలు వేస్తాడు.తను చేసిన పాపానికి కుమార్తె మరియు ప్రజలు అభ్యంతరం చెప్పినప్పటికీ చేసిన తప్పుకు శిక్షగా తన రెండు చేతులను తనే కట్ చేసుకుంటాడు.నొప్పిని




తట్టుకోలేక దగ్గరలో ఉన్న ఓ పుట్టలో చేతులు పెట్టి నిద్రలోకి జారుకుంటాడు.కలలో ఈశ్వరుడు ప్రత్యక్షమై ఈ ప్రదేశంలో గుడి నిర్మించాల్సింది గా రాజును ఆదేశిస్తాడు.రాజు నిద్రలో నుంచి మేల్కొని తన చేతులు బయటకు తీసి చూసుకొగా.కట్ అయిన చేతులు తిరిగి ఎద మామూలు స్థితికి వచ్చేసి ఉంటాయి.తనకు చేతులు ప్రసాదించిన ఈశ్వరుడికి పాణి అనగా (పాణి అంటే చేతులు) పాణికేశ్వర స్వామి పేరుతో ఒక ఆలయాన్ని నిర్మించాడు. పాణికేశ్వర స్వామి పేరు మీద నే ఈ గ్రామానికి పాణ్యం అనే పేరు వచ్చింది.

# పులివెందులలో పోలేరమ్మ గుడి.. మసీదు వివాదం

### పోలీసులను ఆశ్రయించిన ఇరువర్గాలు

పులివెందుల టౌన్ జూలై 22సూర్య న్యూస్: పట్టణంలోని గుంత బజార్ నందు ఉన్నటువంటి మసీదు వద్ద ప్రాచీన కాలం నుంచి వెలిసిన పోలేపల్లి పోలేరమ్మ గుడి అలాగే పక్కనే ఉన్న మసీదు గోడ విషయమై ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. గతంలో ఈ గుడి వద్ద పూజలు చేయవద్దంటూ ఓ వర్గం వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఎన్నో వందల సంవత్సరాల నుంచి ఇక్కడ ఆలయం ఉందని తమకు అడ్డు చెప్పవద్దని మరో వర్గం వారు గతంలో వివరించి ఉన్నారు. అప్పట్లో ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్ళింది. పోలీసులు ఈ వివాద విషయం పై ఇరు వర్గాల వారికి సర్ది చెప్పి పంపారు .తాజాగా పోలేపల్లి పోలేరమ్మ గుడి ప్రాంగణం విషయమై మరోమారు ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. అక్కడ ఒక శూలాన్ని గుడి ముంగిట ఉండేది. అయితే దానిని ఎవరో తీసివేయడంతో తిరిగి శూలాన్ని ఏర్పాటు చేస్తుంటే ఒక వర్గం వారు అడ్డుకున్నారు. దీంతో ఇరువు వర్గాల వారు ఆ ప్రాంతంలో మోహరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారందరినీ పోలీస్ స్టేషన్కు పిలిపించారు. దీంతో డిఎస్పి మురళి నాయక్ పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలను పిలిపించి చర్చలు జరిపారు. అనంతరం అక్కడ నుంచి పోలేరమ్మ గుడి ప్రాంతానికి చేరుకొని ఆ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక వర్గం వారు మాట్లాడుతూ గతంలో వందల సంవత్సరాల క్రితం మసీదు కన్నా ముందే ఆలయం ఉన్నదని పేర్కొన్నారు.



స్వాతంత్రానికి పూర్వం గుడిని కుల్చివేశారని అనంతరం మసీదును నిర్మించారని తెలిపారు. అంతేకాక ఈ వివాద విషయమై సర్వే చేస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని వారు వివరించారు. మరో వర్గం వారు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కాకపోతే తాము గుడి ముంగిట గదులు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలని వారు పేర్కొంటున్నారు. దీంతో డిఎస్పి మురళి నాయక్ ఈ సమస్యపై రెవెన్యూ అధికారులు వచ్చి సర్వే చేయించి ఈ సమస్యకు పరిష్కారం చూపుతారని ఇరూ వర్గాల వారికి తెలియజేశారు. బుధవారం ఆర్డీఓ, ఎంఆర్ఓ సమక్షంలో సర్వే చేసి ఈ సమస్యను పరిష్కరిస్తామని డిఎస్పి మురళి నాయక్ తెలియజేయడంతో ఇరు వర్గాలవారు వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వంగల శశిభూషణ్



రెడ్డి, రాష్ట్ర బిజెపి సాంస్కృతిక విభాగ కన్వీనర్ భాను ప్రకాష్, జై హిందుస్థాన్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి హిందూ జేఏసీ నాయకులు కుప్పాల శ్రీనివాసరెడ్డి మాజీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ వెంకటసుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్, చెన్నారెడ్డి , మురళీమోహన్, వాజ్పేయి, విశ్వహిందూ బజరంగ్దళ్ నాయకులు సర్వేశ్వర రెడ్డి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మరొక వర్గం నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ ఖాదర్బాషా , కలందర్ మత పెద్దలు ఉన్నారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ చాంద్బాషా, ట్రాఫిక్ సిఐ హాజీవల్లి ,ఎస్ఐ నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### జగ్గయ్యపేటను ఇండస్ట్రియల్...

## కారిడార్‌గా ప్రకటించాలి

: సీపీఐ జిల్లా కార్యదర్శి శంకర్


జగ్గయ్యపేట జూలై 22 సూర్య న్యూస్: పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన, చెందుతున్న జగ్గయ్యపేటను ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలని ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కోదాడ రోడ్డు లోని డిపో సెంటర్ లో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ( పిల్లలమర్రి భవన్)లో ఏర్పాటుచేసిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ వామపక్ష భావజాలానికి ఎంతో పేరుగాంచిన జగ్గయ్యపేట లో ఎన్టీఆర్ జిల్లా మహాసభలు జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.పారిశ్రామికంగా కూడా జగ్గయ్యపేట ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జరగనున్న ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభల లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా వేదాద్రి ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు, పోలంపల్లి మున్నేరు ప్రాజెక్టును, లింగాల బ్రిడ్జిని,పాలేటి పై కే. అగ్రహారం వద్ద ఉన్న బ్రిడ్జిని నూతనంగా నిర్మించాలని, ఏ.కొండూరు, తిరువూరు, గంపలగూడెం మండలాల్లో కిడ్నీ బాధితులకు కృష్ణాజిల్లాలు పంపిణీ చేయాలని బుడమేరు ప్రక్షాళన, జగ్గయ్యపేట లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని, ఊరికి దగ్గరలో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ను తరలించాలని తదితర సమస్యలపై పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో జగ్గయ్యపేటలో నిర్వహించే ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలలో పలు ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాన్ని నిర్మించుకునేలా ఈ మహాసభ వేదిక కానున్నదని తెలిపారు. ఈ జిల్లా మహాసభలకు హార్దికంగా ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన ఈ సందర్భంగా ఈ ప్రాంత ప్రజానీకానికి విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ బుట్టి రాయప్ప, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, సహాయ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మెటికల శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శి భోగ్యం నాగులు, పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా, కార్యవర్గ సభ్యులు రాణి,ఏఐవైఎఫ్ నాయకులు కరిసే మధు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గండి క్షేత్రంలో బహిరంగ వేలం పాట

### గండి ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ



వేంపల్లె జూలై 22 సూర్య న్యూస్ : రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రం లో నేడు బుధవారం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ , ఆలయ సహాయ కమీషనర్ జె.వెంకటసుబ్బయ్య లు తెలిపారు. గండిక్షేత్రం లో టోల్ గేట్ వసూలు చేసుకొనుటకు, శ్రావణ మాస ఉత్సవాల యందు ప్రత్యేక పూల అలంకరణ కొరకు టెండర్లు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. గండి క్షేత్రంలోని కార్యాలయం లో బుధవారం ఉదయం 10 : 00 గంటలకు వేలంపాట జరుగునని తెలిపారు. ఎవరైనా ఆసక్తి ఉన్న వారు షరతుల ననుసరించి టెండర్లలో పాల్గొనాలని చైర్మెన్ కావలి కృష్ణ తేజ పిలుపునిచ్చారు.

## ఘనంగా శ్రీ మారెమ్మ దేవి వార్షికోత్సవ వేడుకలు

హిందూపురం జూలై 22సూర్య న్యూస్ : స్థానిక మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ భగీరథ సర్కిల్ లో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశేష భక్తుల నడుమ వేదమంత్రాలతో మూలవిరాట్ మారెమ్మ విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మారెమ్మ దేవి విగ్రహానికి వివిధ రకాల పూలంకరణతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఇది ఇలా ఉండగా భక్తాదులు



ఎంతో భక్తి శ్రద్ధలతో మధుగిరి మారమ్మ ఆలయం నుండి తీర్థం కొబ్బరికాయలు తెచ్చి స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఆషాడ మాసం ఆఖరి మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం అనవాయితుగా ఉంది.కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్, రమేష్ రెడ్డి, లింగారెడ్డి, రామప్ప, బసప్ప, హనుమంతు, మదన గోపాల్ తో పాటు ఆటోనగర్, వీవర్స్ కాలనీ, సడ్లపల్లి ప్రాంత ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి

వేంపల్లె జూలై 22 సూర్య న్యూస్: కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం ప్రకారం నవ్యాంధ్రకు ఇవ్వాల్సింది కొండంత వుండగా ఇచ్చింది గోరంత మాత్రమే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. మంగళవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా కు కేంద్రం లోని మోడీ ప్రభుత్వం పంగనామాలు పెట్టింది. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ తరహా ప్రత్యేక ప్యాకేజీకి కి తిలోదకాలిచ్చింది. జాతీయ ప్రాజెక్టు పోలవరం నత్త నడకన సాగుతోంది. రాజధాని నిర్మాణానికి కేంద్ర గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వడం లేదు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం నిర్మాణం కాలేదు. మోడీ ప్రభుత్వం మోసగారితనం, ప్రాంతీయ పార్టీల చేతగాని తనం ఇందుకు కారణాలు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఉంటే ఇవన్నీ ఎప్పుడో పూర్తి అయి ఉండేవి. సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి వుండేది. టిడిపి మద్దతు పై ఆధారపడి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రస్తుతం మనుగడ సాగిస్తూ ఉంది కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి పైన పేర్కొన్న వాటిని సాధించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.



# అభివృద్ధి శూన్యం ఏడాదికి అప్పు 1, 81 లక్షల కోట్లు

### అబద్ధపు హామీలతో మోసం చేసిన బాబు: వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

పామిడి జూలై 22 సూర్య న్యూస్: రాష్ట్ర ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేకుండా సంవత్సరం పూర్తి చేసుకున్నాక ఉపరిపాలన ఏడాదికని అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, పామిడి పట్టణంలో రెహమాన్ కళ్యాణ మండపం నందు మంగళవారం సమావేశం నిర్వహించారు.అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ సంవత్సరం పూర్తయిన ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి చేయకుండా అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజల కోసం పనిచేశానని ఒక సంవత్సరంలోనే , 1,81 లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు ఏది ఏమైనా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులపై లేనిపోని





కేసులు పెడుతున్నారు ఎన్ని కేసులు పెట్టిన ఊపిరి ఉన్నంతకాలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోసం ప్రాణం ఉన్నంతవరకు పని చేసే కార్యకర్తలు ఉన్నారు.ఎందుకంటే చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కానీ ఎప్పటికీ ఒంటరిగా పోటీ చేసి అధికారం చేపట్టలేదు కేవలం ఇప్పుడు అధికారంలోకి వచ్చారంటే పవన్ కళ్యాణ్ ఉంటేనే మీరు అధికారంలోకి వచ్చారు మేము ఓడిపోయాం అంటే చిన్న చిన్న పొరపాట్ల జరగడం వల్లనే ఓడిపోయాం వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తాం ఎన్ని అబద్ధపు హామీలు ఇచ్చారో ప్రజలు అర్థమయింది స్థానిక సమస్త ఎన్నికల్లో మీమెంటో చూపిస్తామని తెలియజేశారు ఈ కార్యక్ర మంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కత్తిమల చెన్నకేశవరెడ్డి, టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మండ్ల సుధాకర్, బాలకృష్ణ మాజీ కన్వీనర్,పాలెం నారాయణరెడ్డి,దిలీప్ రెడ్డి,వైఆర్ రెడ్డి, చుక్కల సూరి,బొట్టు రామచంద్ర,సాకే ఓబ్లేష్,అబ్బు సాలెహ,నల్ల ఖాదర్ గౌస్,సద్దపుర్ సల్లు, ఓబులేష్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా కలెక్టర్ మరియు గుంతకల్ ఎమ్మెల్యేకు

## కృతజ్ఞతలు తెలిపిన బంటన హాల్ విద్యార్థులు

**ఏపీ స్టేట్ బ్యూరో జూలై 22 సూర్య న్యూస్** అనంతపురం జిల్లా కలెక్టర్ మరియు గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం



బండనహాల్ గ్రామానికి చెందిన విద్యార్థులు, యువత మరియు గ్రామ ప్రజలు మంగళవారం పోస్ట్ కార్డు ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ట్విట్టర్ వేదికగా గ్రామ సమస్యలను తెలుసుకొని వాటి స్కారానికి కృషి చేస్తున్న ఆయనకు బంటనహాల్ గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గుంతకల్ పట్టణం నుండి బంటనహాల్ గ్రామ సమీపానికి రూ.2 కోట్ల 90 లక్షలతో బీటీ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడి బీటీ రోడ్డు మంజూరుకు హామీ వచ్చే విధంగా కృషి చేసిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహకారానికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పర్యటనను

## విజయవంతం చేయండి

**పత్తికొండ జులై 22 సూర్య న్యూస్:** ఈనెల 29వ తేదీన నూతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మొదటిసారి జిల్లాకు వస్తున్న సందర్భంగా, రాష్ట్ర అధ్యక్షుడు పర్యటనను



విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పత్తికొండ అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనపై అలాగే పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేయాలని, సమావేశం ద్వారా పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా పార్టీ కార్యకర్తలకు తెలియజేస్తూ వారిని సన్నద్ధత చేయాలని, ఈనెల 29న కర్నూలుకు రాబోతున్న రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను పత్తికొండ అసెంబ్లీ నుంచి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ పునా మల్లికార్జున,మాజీ రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ దండి మల్లికార్జున, బిజెపి జిల్లా కార్యదర్శి హెూసూరు బ్రహ్మయ్య, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, దేవకుంట రామాంజి తదితరులు పాల్గొన్నారు.

### బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమంని

## జయప్రదం చేయండి

**సీతారామపురం ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి**

**సీతారామపురం జులై 22 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రామిశెట్టి తిరుపతయ్య కాంప్లెక్స్ ఆవరణలో ఈ నెల 24 వ తేదీన (గురువారం) ఉదయం 9.30 గంటలకి



బాబు ష్యూరిటి–మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీతారామపురం ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలం లోని జడ్పిటిసి,ఎంపిటిసిలు, సర్పంచ్ లు, వైసిపి అన్ని విభాగాల అనుబంధ సంఘ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని

## వేగవంతం చేయండి: చింతల శ్రీను

**సీతారామపురం జులై 22 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్నటు వంటి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ



శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సీతారామపురం మండలములోని అన్ని బూత్ ల కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తెలుగు యువత నాయకులు పాల్గొని త్వరితగతిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని టిడిపి మండల కోఆర్డినేటర్ చింతల శ్రీను కోరారు. సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి జిల్లాలోనే మొదటి స్థానంలో సీతారామపురం మండలం ఉండేలా సీతారామపురం మండలంలోని కూటమి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.

## నాసా ఫలితాలు చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**చింతలపూడి జూలై 22 సూర్య న్యూస్ :** స్థానిక చింతలపూడి శ్రీ చైతన్య విద్యాసంస్థల యందు గత సంవత్సరం నిర్వహించిన నాసా పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన



ఏడుగురు విద్యార్థులకు ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ నాసా ఫలితాలలో విద్యార్థులు కనపరిచిన ప్రతిభను ఎంతో ఘనంగా ప్రశంసించారు. ఫలితాలు ఏవైనా చైతన్య విద్యార్థులే మేటియని కొనియాడారు. ముఖ్యఅతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం పార్థసారథి, రీజినల్ ఇంచార్జ్ ఉదయ భాస్కర్, కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు,డీన్ చెన్నకేవులు, సి బ్యాచ్ ఇంచార్జ్ మధు, ఏ.ఓ రవీంద్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని విద్యార్థులని ప్రశంసించారు.

### మిర్యాలగూడ నివాసికి వెన్నెముక కణితి తొలగించిన...

# యశోద హాస్పిటల్ వైద్య బృందం

### ప్రపంచ స్థాయి చికిత్సతో రోగి ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోద హాస్పిటల్

**మిర్యాలగూడ జూలై 22 సూర్య న్యూస్ :** పట్టణానికి చెందిన 35 సంవత్సరాల గోన సరిత 6 నెలలుగా వెన్ను నొప్పితో బాధపడుతున్నారు. దాన్ని ఆమె సాధారణమైన పని ఒత్తిడి వల్ల కలిగిన ఇబ్బందిగా పరిగణించి తగినంత విశ్రాంతి తీసుకోవడం మొదలు పెట్టారు. అంతకంతకూ నొప్పి పెరుగుతూ ఉండడంతో స్థానిక వైద్యులను సంప్రదించారు. వాళ్లు దాన్ని స్పాండిలోసిస్ గా నిర్ధారించి పెయిన్ కిల్లర్స్ ఇవ్వడం మొదలుపెట్టారు. ఎన్ని మందులేసుకున్నా అంతకంతకూ సమస్య పెరుగుతూ వచ్చిందే తప్ప తగ్గే సూచనలు ఏమాత్రం కనిపించలేదు. పైగా కొంత కాలానికి ఆమె కాళ్లు మొద్దుబారడం,మెల్లమెల్లగా ఆమె నడకలో తీవ్రమైన మార్పులు రావడం,నడవలేని స్థితి నుండి మంచం మీదినుండి కాలు కింద పెట్టలేని పరిస్థితికి వచ్చింది. ఆమెను హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చారు. కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ బొట్లఆధ్వర్యంలోని నిపుణులైన మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్యబృందం ఈ కేసును నిశితంగా పరిశీలించి మెదడు, నరాలకు సంబంధించిన ఎం.ఆర్.ఐ స్కానింగ్ చేయించారు. ఈ పరీక్షల్లో ఆమె వెన్నెముకలో పెరుగుతున్న కణతి బయటపడింది. అది మెల్లమెల్లగా పెరుగుతూ నరాలపై,వెన్నెముకపై తీవ్రమైన ఒత్తిడిని కలగజేస్తుండడం వల్ల ఆమెకు తీవ్రమైన నడుము నొప్పి, మెల్లమెల్లగా కాళ్ల తిమ్మిర్లు, నడకలో మార్పులు, కొంత కాలానికి మొత్తంగా అసలు మంచం మీదినుండే లేవలేని పరిస్థితి తలెత్తిందని మలక్ పేట్ యశోదా ఆసుపత్రి వైద్య బృందం నిర్ధారించింది. సమస్య గుర్తించిన తర్వాత దానికి తగిన




పరిష్కారాన్ని వెంటనే కనుగొనాలని. సమర్థులైన మలక్ పేట్ యశోదా ఆసుపత్రి వైద్య బృందం వెంటనే చర్యలు చేపట్టింది. అత్యాధునిక ప్రమాణాలు,వైద్య పరికరాలతో ఐదున్నర గంటలు శ్రమించి కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా. శ్రీనివాస్ బొట్ల ఆధ్వర్యంలోని నిపుణులైన మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్యబృందం రోగికి అత్యంత క్లిష్టతరమైన శస్త్ర చికిత్స చేసి ఆమె వెన్నెముకలో ఉన్న కణతిని తొలగించింది. అత్యంత క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను సరికొత్త వైద్య పరికరాలతో నిర్వహించాము అన్నారు. ఇంట్రాఆపరేటివ్ నేర్వె మానిటరింగ్,సి యు ఎస్ ఎ కవిత్రన్ అల్ట్రాసోనిక్ సరజికల్ఆస్పిరేటర్,అధునాతన మైక్రోస్కోప్ ద్వారా శస్త్రచికిత్స విధానం అత్యంత సూక్ష్మనరాలు సైతం దెబ్బతినకుండా కాపాడడానికి, కణతిని స్పష్టంగాచూడడానికి, కచ్చితమైన సరైన శస్త్రచికిత్సను చేయడానికి ఎంతో ఉపకరించింది అన్నారు. ఆపరేషన్ సమయంలో వెన్నెముకపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తున్న పెద్ద కణతిని ఏమాత్రం దాని అవశేషాలు మిగలకుండా పూర్తిగా తొలగించాము. అతి స్వల్పమైన రక్తస్రావంతో సుమారు ఐదు గంటల వ్యవధిలో అత్యంత కీలకమైన,అధునాతనమైన ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తయ్యింది అన్నారు. శస్త్రచికిత్స అనంతరం, న్యూరో ఐసీయూ ఫిజియోథెరపీ ద్వారా తిరిగి ఆమె నడవగలిగే స్థితికి తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఇప్పుడు సరిత మళ్లీ నిలబడి నడుస్తున్నారు. ఇది తెలంగాణ మహిళల ఆరోగ్య చరిత్రలో ఒక ఆదర్శ విజయగాథగా నిలుస్తోంది అన్నారు. ఈ విజయం మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందాల అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలకు,అత్యాధునిక వైద్య డైగ్నోసిస్ ఇమేజింగ్, ఇంటర్ధిసిప్లైనరీ కేర్ 2 దశలోనూ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్యబృందాల అంకిత భావం, సేవా భావం, నిబద్ధత, వృత్తి నైపుణ్యాలు అత్యవసర వైద్య సేవల విభాగానికి వచ్చిన ప్రతి కేసులోనూ ప్రస్ఫుటంగా తేటతెల్లమవుతున్నాయి అన్నారు. తెలంగాణ జిల్లాల్లోని మారుమూల ప్రాంతాలకు చెందిన రోగులకు సైతం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన అధునాతమైన, సమర్ధవంతమైన వైద్య సేవల్ని అందించడంలో హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రి అంకిత భావం,నైపుణ్యం మలక్ పేట యశోదా ఆసుపత్రి నిబద్ధతకు ఇవి చిహ్నాలనీ యశోదా హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కే. శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ చిదుర మీడియా సమావేశంలో తెలిపారు.

## శ్రీ విజేత లో వరల్డ్ బ్రెయిన్ డే

**తాళ్లపూడి జూలై 22 సూర్య న్యూస్ :** వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా శ్రీ విజేత హై స్కూల్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్



ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో బయాలజీ టీచర్ ఎం కరుణ విద్యార్థులకు బ్రెయిన్ మోడల్ చూపుతూ బ్రెయిన్ పనితీరును వివరించారు. మానసిక ఒత్తిడి తగ్గించుకునేందుకు ధ్యానం, యోగా చేయాలని సూచించారు. నాడీ కణాలు చురుగ్గా పనిచేసేందుకు పజిల్స్, పుస్తకాలు చదవడం మంచిది అని తెలిపారు. ఉపాధ్యాయులు కరిష్మా, గంగారత్నం, నిస్సి, సలోమి, మేరీ కిరణ్మయి, సాయి లత, వెంకట్, విజయ్ రాజు, ఆలీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా...

## కూటమి పాలన

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**రావులపాలెం జూలై 22 సూర్య న్యూస్:** ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం





రావులపాలెం మండలం ఈతకోటలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. ఏడాదిలోనే రాష్ట్రంలో అభివృద్ధి పరంగా ఎన్నో విజయాలు సాధించామని తెలిపారు. పింఛన్ల పెంపుతో మొదలుకొని మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు అమలు చేశామని తెలిపారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే బండారు అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో సఫలీకృతం అయ్యామన్నారు. ఈ విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పాటుపడుతున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులను కలుసుకొని తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థుల మిత్ర కిట్లు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చాలా బాగున్నాయని చెప్పడంతో ఎమ్మెల్యే బండారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం కూటమి నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రపంచ మెదడు వ్యాకులత

## నివారణ దినోత్సవం

**శరీర అవయవాలలో మెదడు ముఖ్యం :డాక్టర్ కామరాజు**

**కాకినాడ బ్యూరో జూలై 22 సూర్య న్యూస్:** మన శరీరంలోని అత్యంత ముఖ్యమైన అవయవాలలో మెదడు ఒకటని ఇది కదలిక, జ్ఞాపకశక్తి, ప్రవర్తన, నిర్ణయం తీసుకోవడంలో



కీలక పాత్ర పోషిస్తుందని ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్. బెజవాడ కామరాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో ప్రపంచ మెదడు వ్యాకులత నివారణ దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పెరుగుతున్న నాడీ సంబంధిత రుగ్మతలపై ప్రపంచ దృష్టిని ఆకర్షించే లక్ష్యంతో 2014 నుండి జూలై 22న ప్రపంచ మెదడు వ్యాకులత నివారణ దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా వైకల్యానికి లేదా మరణాలకు నాడీ సంబంధిత రుగ్మతలు ప్రధాన కారణాలలో ఒకటన్నారు. మెదడు ఆరోగ్యం పట్ల అవగాహన ఉంటే వైకల్యాన్ని నివారించవచ్చన్నారు. ఆరోగ్యకరమైన మెదడు కోసం క్రమం తప్పకుండా ఏడు గంటల పాటు నిద్రపోవాలని, నిరాశ, ఆందోళన ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తలకు గాయాలు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మానసిక ఒత్తిడి ఉండరాదన్నారు. మధుమేహం, బీపీ లను నియంత్రణలో ఉంచాలన్నారు. ఆకుపచ్చ కూరగాయలు ,బీన్స్, సముద్ర ఆహారం, గింజలు, విత్తనాలు మొదలైన ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవాలని డాక్టర్ కామరాజు తెలిపారు. క్లబ్ అధ్యక్షులు ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ కామరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు ,చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కృష్ణాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికను....

## విడుదల చేసిన యాదవ సంఘం నాయకులు

**సోమందేపల్లి జూలై 22 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం ఆధ్వర్యంల శ్రీ కృష్ణాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలు మంగళవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ప్రతి సంవత్సరం జరుపుకోవడం ఆనవాయితీ అదేవిధంగా ఈ సంవత్సరం వేడుకలలో కులాలకతీతంగా పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించు కుందామని యాదవ సంఘం నాయకులు తీర్మానించుకొని శ్రీ కృష్ణుడి జన్మాష్టమి వేడుకలను ఆగస్టు 22న శుక్రవారం నిర్వహించుకోబోతున్నామని అందుకోసం మండలంలోని యాదవులందరూ ఇతర కులాల ప్రజలు, ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరడమైనది. ఈ వేడుకలను హిందువులు అందరూ కలిసి హిందూపూర్ రోడ్ నక్కలగుట్ట ప్రాంతంలో నిర్వహించుకుంటున్నామని తెలియజేశారు. ఉదయం శ్రీ కృష్ణుడి ప్రతిమ విగ్రహానికి విశేష పూజలు జరుపుకుంటూ 12 గంటలకు శ్రీ కృష్ణుడి స్థల




పరిశీలనలు పూజా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నవని వివరించారు కావున మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమాలకు ముఖ్య నాయకులు మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రతి ఒక్కరిని ఆహ్వానించామని తెలిపారు అందులో భాగంగానే శ్రీ కృష్ణాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను విడుదల చేయడం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, కోశాధికారి నరసింహమూర్తి యాదవ్ ,గౌరవ సలహాదారులు జిపి నరసింహ యాదవ్ ,ప్రచార కార్యదర్శి రమేష్ యాదవ్, మాజీ యాదవ సంఘం అధ్యక్షులు శివశంకర్ యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ,యూత్ అధ్యక్షులు మైలారి యాదవ్ యూత్ సహాయ కార్యదర్శి నాగరాజు యాదవ్ ,ధనంజయ యాదవ్ ,ఓబులేష్ యాదవ్, మనోహర్ యాదవ్ ,మారుతీ యాదవ్, గణేష్ యాదవ్, క్రిష్టప్పయాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం


**హొళగుంద జూలై 22 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో కన్నడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు



వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు మరియు గ్రామస్తులు శాలువాపూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీ అన్నది సర్వసాధారణమని, బదిలీ అయిన ఉపాధ్యాయులు స్థానికంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారని అలాంటివారు బదిలీ కావటం తమకు బాధాకరమైన సంఘటన అని అన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులలో శివశంకర్ రెడ్డి, మూసా సాబ్, జిలాన్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి, చదువుకున్న పాఠశాలకు, మరియు గ్రామస్తులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మధుసూదన్ రావు, ఉపాధ్యాయులు వెంకటేష్, శ్రీవాణి ,ధనుంజయ, హరి, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సీతారామపురం జూలై 22 సూర్య న్యూస్ :** ఇటీవల సీతారామపురం మండలంలోని సోంపల్లి గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త గొల్లపల్లి సురేష్ అనే వ్యక్తి రోడ్డు రోడ్డు




ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే అయితే సీతారామపురం మండల జనసేన సీనియర్ నాయకుడు చిన్న వీరయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 4 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అంతేకాకుండా మొదటి పిల్లల చదువులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సోంపల్లి జనసేన సైనికులు భాస్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ కొల్లాపూరమ్మ,శ్రీ బంగారమ్మల

# కుంభోత్సవ కార్యక్రమం

**హొళగుంద జూలై 22 సూర్య న్యూస్:** మండలంలోని పెద్దహ్యాట గ్రామంలో శ్రీ కొల్లాపూరమ్మ,శ్రీ బంగారమ్మల కుంభోత్సవ కార్యక్రమం మంగళవారం



గ్రామస్తులు,ప్రజలు, భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు ఉదయం అమ్మవార్లకు గంగిపూజ నిర్వ హించారు. ఆలయ అర్చకులు భక్తులతో కలసి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు అక్కడి నుంచి కుంభాలను ఆలయాలకు ఊరేగింపుగా తెచ్చి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం అమ్మవార్లకు అభిషేకాలు, మహా మంగళ హారతి, నైవేద్యాలను సమర్పించారు.



భక్తులు బీరప్ప డోళ్లతో ఊరేగింపుగా వచ్చి తదితర పూజలు కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో భక్తులు పిండివంటలు చేసి ,నైవేద్యంగా సమర్పించారు. దీంతో వారు సమృద్ధిగా వర్షాలు కురువాలని, పాడిపంటలతో ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బలిజ సంఘం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తాం

**వేంపల్లె జూలై 22 సూర్య న్యూస్ :** బలిజ సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు బలిజ సంఘం అధ్యక్షులు నంభూరి కుళాయప్ప, కటిక చంద్ర శేఖర్ లు పేర్కొన్నారు.శ్రీ



శ్రీ గౌరిదేవి బలిజ సంఘం అధ్యక్షులుగా వీరు సంఘం విజయవంతమైన కార్యక్రమాలు నడిపించడంలో కీలక పాత్ర పోషించారు. సంఘం వృద్ది కొరకు అనేక ప్రణాళికలు చేసుకుని ముందుకు నడిపించారు. దీంతో గౌరీదేవి బలిజ సంఘం సభ్యులు వారిని ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రెండవ సారి గౌరీదేవి బలిజ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. బలిజ సంఘం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తామని వారు తెలిపారు.

### మడికి మార్కెట్ సమీపంలో...

# ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి మరొకరికి గాయాలు

**ఆలమూరు జూలై 22 సూర్య న్యూస్:** మండలంలోని మడికి అంతర రాష్ట్ర కూరగాయల మార్కెట్



సమీపంలో 216(ఏ)నెంబరు గల జాతి రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంపల చంద్రశేఖర్ (50) అనే వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.అమలాపురం ముక్కామల వద్ద ఉన్న ఇరుసుమండ గ్రామానికి చెందిన డ్రైవర్ చంద్రశేఖర్ ఏపీ 39 యుఎఫ్ 7708 నెంబర్ గల ఐచర్ వ్యాన్ పై కొత్తపేట నుండి బయలుదేరి రాజమహేంద్రవరం వెళ్తున్నారు. అలాగే ఆ వాహనంలో రావులపాలెం నుండి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ వరకు లిఫ్ట్ ద్వారా మరో



వ్యక్తి ప్రయాణిస్తున్నారు. ఇదిలా ఉండగా అదే మార్గంలో మడికి కూరగాయల మార్కెట్ సమీపంలో ఏపీ 39 టీ 8379 నెంబరు గల మరో లారీ వాహనానికి సాంకేతిక లోపాలు ఏర్పడడంతో వాహనాన్ని నిలిపివేసి డ్రైవర్,క్లీనర్ కలిసి మరమ్మత్తులు నిర్వహించు కుంటున్నారు. ఇదే క్రమంలో వెనుక నుండి వస్తున్న ఐచర్ వ్యాన్ ఆగిఉన్న లారీని వెనుక భాగంలో బలంగా ఢీకొనడంతో డ్రైవర్ చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే వాహనంలో ప్రయాణిస్తూ వాహనంలో ఇరుక్కుపోయిన వ్యక్తికి తీవ్ర రక్తపు గాయాలు



కావడంతో పోలీస్ సిబ్బంది, హైవే సిబ్బంది కలిసి ప్రొక్లైన్ సహకారంతో సుమారు రెండు గంటలపాటు శ్రమించి క్షతగాత్రుడను వెలికితీసి అంబులెన్స్ లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

# టి.బి.వ్యాధిపై అవగాహన

**హొళగుంద జూలై 22 సూర్య న్యూస్:** టీబి వ్యాధి అంటువ్యాధి కాదని క్షయ వ్యాధి పట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ న్యూట్రల్, డాక్టర్ రాధా మరియు సిహెచ్ఓ





చంద్రశేఖర్లు మండలంలోని కోగిలతోట గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దగ్గినప్పుడు తుమ్మినప్పుడు, ఒకరి నుండి ఒకరికి వచ్చే అంటువ్యాధి అని, రెండు వారాల కంటే అధికంగా జ్వరం దగ్గు విపరీతంగా తగ్గినప్పుడు రక్తము పడుట వంటి లక్షణాలు కనబడితే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించాలని సూచించారు. అలాంటివారు ఆరు నెలలపాటు ప్రభుత్వం అందించే ఉచిత టీవీ మందులను వాడితే క్షయ నుండి విముక్తి పొందవచ్చుని తెలిపారు. టీబి రోగులు రెండు నెలలకు ఒకసారి గజ్జ పరీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. లక్షల విలువ చేసే మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి

**సింహాద్రిపురం జులై 22 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి



పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన స్వగృహం నందు ప్రజా దర్బార్ కార్య క్రమంను నిర్వహించారు. పలు సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించి వారి యొక్క సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుండడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిశీలించి వాటిని పరిష్కారం చేసి అర్జీదారులకు తెలపాలని అధికారులను ఆదేశించారు.

### పాత చింతలపూడి గ్రామంలో ఉన్న మంచినీటి

# సమస్యను పరిష్కరించాలి

### సిపిఐ మండల కార్యదర్శి టి.బాబు


**చింతలపూడి జులై 22 సూర్య న్యూస్ :** చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని పాత చింతలపూడి గ్రామంలో పేరుకి ఐదు బోర్లు ఉన్నాయని, వీటిలో పనిచేసేది ఒకటి



మాత్రమేనని, మిగతావి నాలుగు నెలలుగా పనిచేయడం లేదని అధికారులను ఎప్పుడు అడిగినా ఇదిగో రేపు మాకు అంటూ దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని మంచినీటి సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలం చెందారనిగ్రామస్తులు స్థానిక సాయిరాం సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. గ్రామానికి నూతనంగా ఒక బోరు వెయ్యాలని అదేవిధంగా హై లెవెల్ వాటర్ ట్యాంక్ ను నిర్మించాలని వీరు ఆందోళన చేశారు.ఈ రాస్తారోకో వద్దకు నగర పంచాయతీ ఏఈ రత్నాకర్ మరియు కూటమి నాయకులు కర్లపూడి రాజరత్నం వచ్చి పది రోజుల్లో కొత్త బోరు వేయిస్తామని పాతవి పీకినవి ఈరోజు రేపట్లో బిగిస్తామని హామీ ఇచ్చిన మేరకు ఆందోళన తాత్కాలికంగా విరమించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తుర్లపాటి బాబు మాట్లాడుతూ మంచినీటి సమస్యను ఆగస్టు 4,వ తేదీ లోపు పరిష్కరించని పక్షంలో ఆగస్టు 5,వ తేదీన గ్రామస్తులు అందరితో కలిసి మున్సిపల్ ఆఫీసు ముట్టడి చేస్తామని మున్సిపల్ అధికారులను ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో గ్రామస్తులు పేద గర్ల బాబు, పేదగర్ల రమేష్, బోడ చిరంజీవి, గోగు మాధవ,సిపిఐ శాఖ కార్యదర్శి ముల్లగిరి నాగేశ్వరావు, సహాయ కార్యదర్శి తొర్లపాటి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ముల్ల గిరి లాజరు, మండల కౌన్సిల్ సభ్యులు ముల్లగిరి అలెగ్జాండర్, ఏఐవైఎఫ్ నాయకులు నక్క వంశీ, గట్టు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు - తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి

**కొడవలూరు జూలై-22 సూర్య న్యూస్:** మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ



అవగాహన సదస్సులో స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు రావలసిన ప్రభుత్వ సరుకులను సకాలంలో సక్రమంగా అందించాలని, వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెల 1వ తారీకు కంటే నాలుగు రోజులు ముందు వారి గృహానికే వెళ్లి రేషన్ అందించాలని, ఈ క్రమంలో ఏ రేషన్ డీలర్ కూడా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, వృద్ధులకు, వికలాంగులకు సకాలంలో సరుకులు వారి గృహానికి చేరటం లేదని నా దృష్టికి వచ్చింది అని ఇటువంటి ప్రక్రియ కొనసాగితే కఠిన చర్యలు తీసుకోబడతాయని స్ఫూర్తి రెడ్డి రేషన్ డీలర్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని రేషన్ డీలర్లు, కూటమి ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# తల్లికివందనం కోసం కాళ్లరిగేలా ఆఫీసుల చుట్టూ తిరగాలా..?

### పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు

**జగ్గంపేట జూలై 22సూర్య న్యూస్:** అర్హత ఉన్నా మాకు తల్లికి వందనం రాకపోవడంతో గ్రామపంచాయతీ ఆఫీస్ వద్దకు,



ఎలక్ట్రికల్ అధికారుల వద్దకు, రెవెన్యూ అధికారుల వద్దకు ఎన్నిసార్లు తిరిగినా మాకు న్యాయం జరగటం లేదని తల్లికి వందనం లబ్ధిపొందని కొందరు బాధితులు సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్రను ఆశ్రయించారు. బాధితులతో కలిసి జగ్గంపేట తహసీల్దార్ రమేష్ ని, ఎలక్ట్రికల్ ఏఈ మాధురి ని కలిసి తల్లికి వందనం సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూర్యచంద్ర కోరారు.ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఎన్నికల హామీలో భాగంగా తల్లికి వందనం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి 13 వేలు తల్లుల ఖాతాలో వేయడం



అభినందనీయమని ఎంతోమంది తల్లులు ఆనందంతో ఉన్నారని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అర్హత ఉండి తల్లికి వందనం లబ్ధి పొందని అక్కచెల్లెమ్మలు ప్రతి గ్రామంలోనూ సుమారు 10 నుండి 20 మంది ప్రతిరోజు ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతూ ఆవేదనతో ఆందోళన పడుతున్నారని,సమస్యల పరిష్కారం కోసం తల్లికి వందనం పెండింగ్ లిస్టులతో నాలుగు మండలాల్లో ఉన్న ఎలక్ట్రికల్, రెవెన్యూ అధికారులతో గౌరవ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హత ఉన్న మహిళలు ఆఫీసుల చుట్టూ తిరగకుండా తక్షణం సమస్యలు పరిష్కరించే విధంగా తగిన ఆదేశాలు ఇవ్వడంతో పాటు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి డబ్బులు పడే వరకు ప్రతివారం తల్లికి వందనం ప్రగతిపై సంబంధిత అధికారులతో రివ్యూ చేయడం ద్వారా నూరు శాతం జగ్గంపేట నియోజకవర్గంలో తల్లికి వందనం కార్యక్రమం విజయవంతం అవుతుందని పాటంశెట్టి సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పైడిమెట్టలో జెండా దినోత్సవం కార్యక్రమం

**తాళ్ళపూడి జూలై 22 సూర్య న్యూస్ :** మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్టలో మంగళవారం జెండా దినోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా



ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గా రావు భారత జాతీయ జెండా ఆవశ్యకత, చరిత్ర గురించి వివరించారు. 20వ శతాబ్దం ప్రారంభంలో జాతీయోధ్యమం బాగా ఊపందుకున్న సందర్భంలో జాతీయోద్యమ స్ఫూర్తిని, లక్ష్యాలను ప్రతిబింబించేందుకు జాతీయ పతాకం అవసరమైంది. 1904లో వివేకానందుని శిష్యురాలు నివేదిత మొదటి సారిగా భారత దేశానికి జెండా తయారు చేసింది. దీనిలో ఎరుపు, పసుపు రంగులు కలిగి మధ్యలో వజ్రాయుధం, తెల్ల తామర గుర్తులు, భారత మాతకు వందనం అనే అక్షరాలు దానిలో ఉండేవి ఐతే మొట్ట మొదట త్రివర్ణ పతాకం 1905లో బెంగాల్ విభజన సమయంలో తయారు చేయబడింది. దీనిని కలకత్తా పతాకం అనేవారు. 1907లో కూడా మరొక జెండా తయారు చేయబడినది. గాంధీ పోరాట కాలంలో ఆయన సూచన మేరకు భారత జాతీయ జెండాను పింగళి వెంకయ్య తయారు చేశారు. ఇది దీర్ఘచతురస్రాకారంలో ఉండి కాషాయ రంగు, ఆకుపచ్చ తెలుపు రంగులు సమ నిష్పత్తిలో త్రివర్ణంగా ఉంటూ మధ్యలో 24 ఆకులు గల నేవీ బ్లూ రంగులో ఉండే చక్రమైన అశోక చక్రంతో ఉంటుంది. 1947 జులై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొందింది. కాషాయం త్యాగానికి తెలుపు వెలుగుకు సత్యానికి, ఆకుపచ్చ మట్టితో మనకున్న అనుబంధానికి, ఆకు పచ్చ చెట్లకు చిహ్నాలు. అశోక చక్రం ధర్మ పాలనకు చలనానికి చైతన్యానికి గుర్తు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు ధర్మాన రాము, విద్యార్థులు ఉన్నారు.

## అకాడమిక్ మోనిటరింగ్ విభాగానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**పాడేరు జూలై 22 సూర్య న్యూస్:** అకాడమిక్ మోనిటరింగ్ విభాగానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, సమగ్ర శిక్ష ఎపిసి స్వామి



నాయుడులను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం పిఎమ్ఆర్సి సముదాయంలో గల కార్యాలయాలు ఆహార భద్రత, ఇంజనీరింగ్, ఉపాధి కల్పన, జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష కార్యాల యాలను సందర్శించారు. విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి విధుల గూర్చి ఆరా తీశారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ ను సందర్శించి విద్యార్థుల అభ్యాసన, సామర్థ్యాలను తెలుసుకొని వాటిని పెంచేందుకు కావలసిన దిశా నిర్దేశాలు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సమగ్ర శిక్ష, గిరిజన విద్య విభాగంలతో సమన్వయపరచుకొని కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. పిఎమ్ఆర్సి భవనాన్ని పరిశీలించి మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఐటిడిఎ పాడేరు పిఎమ్ఆర్సిలో విధులు నిర్వహిస్తున్న ఎఎంఒ, సిఎమ్ఓలను సమగ్ర శిక్ష కార్యాలయంలో పనిచేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో మంచి సబ్జెక్టు ఉన్న టీచర్లను గుర్తించి గ్రేడింగ్ ఇవ్వాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, సమగ్ర శిక్ష ఎపిసి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## హెబ్బటం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓలు

**హొళగుంద జూలై 22 సూర్య న్యూస్:** మండలంలోని హెబ్బటం గ్రామంలోని మోడల్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల ఎంఈఓ 1 సుధారాణి,ఎంఈఓ 2 కబీర్




సాబ్ ఆకస్మికంగా తనిఖీ గావించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం తో కలిసి పాఠశాల రికార్డులను పరిశీలించారు. అలాగే పాఠశాలలో నెలకొన్న సమస్యలపై వారిని అడిగి ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకంను మెనూ ప్రకారంగా విద్యార్థులకు పంపిణీ చేయాలని వంట ఏజెన్సీకి ఆదేశించారు. అలాగే నాణ్యమైన విద్యను అందించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎంబీఏంబి డేటాను కలెక్ట్ చేసుకుని పాఠశాల స్థితిగతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎం,పాఠశాల ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల జలాశయంలో ఒక గేటు ఎత్తివేత

**శ్రీశైలం జూలై 22 సూర్య న్యూస్:** శ్రీశైలం జలాశయంలో మంగళవారం నాడు ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో ఒక గేటును ఎత్తి దిగు



నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేస్తున్న జల వనరుల శాఖ అధికారులు. రెండు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి వస్తున్న అధిక నీటితో జల వనరుల శాఖ అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు.

# కర్షకుడిగా వ్యవసాయం చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

### నేను మీకు తోడు అంటూ వరి నాట్లు...నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు...ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర కిలకం







**మిర్యాలగూడ జులై 22 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తకెళ్ళపాడు గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్ తో దమ్ము చేసి మహిళలతో కలిసి నాట్లు వేసిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.రైతులకు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులతో కలిసి వ్యవసాయ చేయడం చాలా సంతోషంగా ఉంది.రైతన్నల కష్టాన్ని మనం రైతుగా మారినప్పుడే పూర్తిగా అర్థం అవుతుంది అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అన్నపూర్ణగా పిలుస్తారు.ఆ పేరు రావడానికి రైతన్నల పాత్ర కిలకం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుంచి రైతు రుణమాఫీ,రైతు భరోసా, సన్నవడ్లకు 500 బోనస్ ఇలా అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రైతు ప్రభుత్వంగా రైతుల పక్షాన పనిచేస్తుంది అన్నారు.గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా కేవలం వందల ఎకరాలు ఉన్న భూసాములను ప్రభుత్వం ధనంతో పోషించింది.కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిన్నర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,క్యాబినెట్ అందరూ ఏకాభిప్రాయంతో రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్నబియ్యం,ఇందిరమ్మ ఇళ్లు , బీసీ రిజర్వేషన్,200 యూనిట్ల ఉచిత విద్యుత్, సంక్షేమాలను పేదలకు అందించింది.ప్రజా పాలన అందిస్తున్న మన ప్రజా ప్రభుత్వానికి మీ అందరి ఆశీర్వాదాలు ఉండాలి.మన చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో కొలువుతీరిన ముగ్గురు గ్రామ దేవతలు

**పులివెందుల టౌన్ జులై 22సూర్య న్యూస్:** పులివెందులలో పురాణ కాలం నుంచి ముగ్గురు గ్రామదేవతలు కొలువుతీరి గ్రామ రక్షణకు పాటుపడుతున్నారు.దాదాపుగా వందల





సంవత్సరాల క్రితం పులివెందుల పట్టణం ఏర్పడక ముందు వీరు ఇక్కడ కొలువు తీరడం విశేషం. ప్రధానంగా పులివెందులలోని పోలేపల్లి లో వెలసిన పోలేరమ్మ (ప్రస్తుతం గుంత బజార్ మసీదు వద్ద ఉన్న ఆలయం) అలాగే నడివీధి పెద్దమ్మ (బంగారం అంగళ్ళ మధ్యలో ఉన్నటువంటి ఆలయం) ఇక ప్రధానంగా శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయం (అంకాలమ్మపేటలో వెలసిన ఆలయం) ఈ మూడు ఆలయాలు వరుస క్రమంలో కొలువు తీరడం విశేషం. ఒక గ్రామంలో ఒకరో ఇద్దరో గ్రామదేవతలు కొలువుంటారు .కానీ పులివెందులలో ముగ్గురు గ్రామదేవతలు కొలువు తీరడం గొప్ప విశేషమని పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. వాస్తవానికి పులివెందుల గ్రామం ఏర్పడక ముందు నుంచే ఉన్నటువంటి ఈ ఆలయాలు ఎంతో మహిమాన్వితమైనదిగా ప్రజలు కొలుస్తుంటారు. ఈ ముగ్గురు అమ్మవారులు రాత్రి వేళల్లో గ్రామంలో సంచరిస్తూ ఎలాంటి దుష్ట శక్తులు గ్రామంలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటూ ఉంటారని పురాణ కథనం ప్రచారంలో ఉంది. ముఖ్యంగా పులివెందుల పూర్వం నుంచి ఉన్న ఈ గ్రామదేవతలను చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల వారు ఎంతో భయభక్తులతో కొలిచేవారు. ప్రతి మంగళ, శుక్ర ,ఆది వారాలలో అమ్మవారల శాంతి కోసం పూజలు, జంతుబలులు ఇస్తూ తమను చల్లగా చూడమని ప్రార్థించేవారు. గ్రామం ఏర్పడిన తర్వాత పులివెందులలో ఉన్నటువంటి ప్రధాన ఆలయాలతో పాటు ముఖ్యంగా శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం, పడమటి వీరాంజనేయ స్వామి, తూర్పు వీరాంజనేయ స్వామి, వీరభద్ర స్వామి, మిట్ట మ ల్లీశ్వర స్వామి ఆలయాలతో పాటు ఈ గ్రామ దేవతలకు కూడా విశేషంగా ఉత్సవాలు నేటికీ ఆనవాయితీగా సాంప్రదాయపద్ధంగా నిర్వహిస్తున్నారు.ప్రతి ఏడాది దేవర ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తోంది.అంతేకాక ఈ సందర్భంగా పులివెందుల గ్రామమే కాకుండా సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లకు మొక్కుబడులు చెల్లించుకుంటారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు ఏవైనా అమ్మవారు, ఆటలమ్మ, తట్టు, పొంగు, జ్వరం ఇతర రకాల వ్యాధులు వస్తే వీరి చల్లని దీవెనలు వల్ల అవి నయమవుతాయని నమ్మకం బలంగా ఉంది.ఈ ముగ్గురు అమ్మవార్లకు ప్రతినిత్యం కులమత బేధాలు లేకుండా ముస్లిం, క్రిస్టియన్, హిందువులు కలసి ఐక్యంగా పూజలు నిర్వహించుకుంటున్నారు. గ్రామంలో నిర్వహించే దేవర కార్యక్రమంలో కూడా కుల మత భేదాలు పాటించకుండా అందరూ పాల్గొంటారు.ఈ అమ్మవార్ల చరిత్రను తెలుసుకున్న తెలుసుకున్న ఎంతోమంది ఈ ఆలయాలు ఇక్కడ ఏర్పడడం ఎంతో మహిమ ఉందంటూ పేర్కొంటున్నారు.ఈ అమ్మవార లకు నేటికీ ప్రతి మంగళ,శుక్ర, ఆదివారాలలో క్రమం తప్పకుండా ప్రజలు చల్లను సమర్పించడం, బలులు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ ముగ్గురమ్మలకు సంబంధించి అంకాలమ్మ తల్లికి అతిపెద్ద ఆలయం నిర్మించడం జరిగింది. మిగిలిన నడి వీధి పెద్దమ్మ, పోలేపల్లి పోలేరమ్మలకు చిన్నపాటి గుడులను నిర్మించడం విశేషం. ఇంతటి మహిమాన్వితమైన ఈ గ్రామదేవతలు పులివెందులకు రక్షణ దేవతలుగా నేటికీని పూజలు అందుకుంటున్నారు.

### విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే సమస్యల పరిష్కారానికి

## సత్వర చర్యలు తీసుకోండి

### రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ కు ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి


**ఎన్టీఆర్ బ్యూరో జులై 22 సూర్య న్యూస్ :** రైల్వే డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని, అమృత భారత స్టేషన్ 2.0 పథకం కింద విజయవాడ రైల్వే



స్టేషన్ అభివృద్ధికి నీతి ఆయోగ్ మంజూరు చేసిన నిధులను రైల్వే శాఖ ద్వారా త్వరితగతిన విడుదల చేయించాలని రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ కు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ ను రైల్ భవన్ లోని ఆయన కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. అనంతరం విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ తో ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. విజయవాడ రైల్వే డివిజన్లో పెండింగ్ లో వున్న లెవెల్ క్రాసింగ్ నెం. 316 (విజయవాడ %-% గుణదల), లెవెల్ క్రాసింగ్ నెం. 147 (రాయనపాడు %-% కొండపల్లి), లెవెల్ క్రాసింగ్ నెం. 148 (విజయవాడ %-% రాయనపాడు), లెవెల్ క్రాసింగ్ నెం. 8 (విజయవాడ –రామవరప్పాడు), వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జులు (%=శీదీం%) ,రోడ్ అండర్ బ్రిడ్జులు (%=బదీం%) నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే అమృత భారత స్టేషన్ 2.0 పథకం కింద విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి నీతి ఆయోగ్ మంజూరు చేసిన రూ. 836.47 కోట్ల నిధులను రైల్వే శాఖ త్వరితగతిన విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన విజ్ఞప్తులపై రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ సానుకూలంగా స్పందించటమే కాకుండా సంబంధింత అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది.

## రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవిని మర్యాదపూర్వకంగా కలిసినా గిడ్డి ఈశ్వరి

**పాడేరుజూలై 22సూర్య న్యూస్:** గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు నేతృత్వంలో పాడేరు ఐటీడీఏలో మంగళవారం గిరిజనులకు గుండెకాయ లాంటి జీవో నెంబర్ 3పై నిర్వహించిన



వర్క్ షాప్ కు రాష్ట్ర ట్రైబల్ వెల్పర్ డైరెక్టర్ సదా భార్గవి ని ఐటిడిఏ ప్రాంగణంలో పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మర్యాదపూర్వకం కలిసి దుశాలువా కప్పి పుష్పగుచాం అందించారు. రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవితో పాటువర్క్ షాప్ లో జీవో నెంబర్ 3, గిరిజన చట్టాలపై జరిగిన సమావేశంలో గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**దేవనకొండ జూలై 22 సూర్య న్యూస్:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మత్తు పదార్థాల వ్యసనం–పర్యవసానాలు అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డా. కె.వేణుగోపాల్ మాట్లాడుతూ తోటి వారి ప్రోద్బలంతో కానీ, మానసిక ఒత్తిడుల ప్రభావం వల్ల కానీ యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని తెలిపారు. చాటు మాటు దారులు దాటుకుని పాఠశాలలు, కళాశాలలకు మత్తుపదార్థులు విస్తరిస్తున్నాయని, మత్తు పదార్థాలు మొదట్లో ఆనందం, సంతోషం వంటి భావనలు ప్రేరేపించి ఆనంద డోలికల్లో తేలేలా చేస్తాయని వీటి ప్రభావం తగ్గగానే మనసును తీవ్ర ఆందోళనలతో కుదుపేసి మరల తీసుకునేంత వరకు కుదురుగా నిలబడనీయవన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో







వివరించారు. డ్రగ్స్ నోటి ద్వారా తీసుకుంటే జీర్ణాశయం, కాలేయం దెబ్బతింటాయి. పొగ ద్వారా తీసుకునే వాటితో ఊపిరితిత్తులు, గుండె దెబ్బతింటాయి. ఇంజక్షన్ల ద్వారా తీసుకుంటే హైపటైటిస్, హెచ్ ఐ వి వంటి రోగాలు వచ్చే అవకాశం ఉంది. కావున మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. సీఐ వంశీనాథ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును పూర్తిఅంధకారం చేస్తాయని వీటిని కొనటానికి నేరాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మీ పరిసరాలలో మత్తు పదార్థాల అమ్మడం జరిగిన, తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటి నివారణకు ఈగల్ అనే ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి మత్తుపదార్థాల నివారణకు కృషి చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులకు దిశ ఆప్ గురించి తెలియ చేశారు ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శర్మ గారు మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, వారి ప్రవర్తనను గమనిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సందేహం ఉంటె వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యాం బాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 23 జూలై, 2025

### పెద్దాపురం పట్టణంలో మరిడమ్మ అమ్మవారి
# జాతర మహోత్సవాలు

**కాకినాడ /పెద్దాపురం బ్యూరో జులై 22సూర్య న్యూస్** జిల్లా లోని పెద్దాపురం పట్టణంలో మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల కోపరేటివ్ సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు



తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో పెద్దాపురం పట్టణం శ్రీ శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం కి విచ్చేసిన భక్తులకి సౌకర్యార్థం కొరకు సుదూర ప్రాంతాల నుండి నుండి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా మధ్యాహ్నం అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప డిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుండి ఇటు శ్రీకాకుళం అటు కృష్ణాజిల్లా నుండి ఎంతోమంది భక్తులు వస్తారని వచ్చినా ప్రతి భక్తులు ఆకలితో వెనక్కి వెళ్లకుండా ప్రతి ఒక్క భక్తుడికి కడుపునిండాలని ఆలోచనతో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎంతో ఇష్టమైన కార్యక్రమం పేదవాడి ఆకలితీర్చే అన్నదాన కార్యక్రమం అని అయన స్ఫూర్తితో ఈ అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేసారు. అదే విదంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని భక్తులకి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పోలమారాశెట్టి సత్తిబాబు, గౌడ చైర్మన్ తుమ్మల బాబు,మండల అధ్యక్షులు దాసు శివబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాదిరెడ్డి శేఖర్, కౌన్సిలర్ ఓబిలిశెట్టి గున్ని మరిడమ్మ ఆలయం కమిటీ మెంబర్ త్రిపరగిరి చంద్రముఖి సకరు కనకారావు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ వంగలపూడి సతీష్,కటారి శ్రీను, తమనార లక్ష్మణ్ దివకార్, ఖండవిల్లి సత్య,స్వామి,నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన
## ఆలయ కార్య నిర్వహణ అధికారి

**శ్రీశైలం జూలై 22 సూర్య న్యూస్:** శ్రీశైల ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాన్ని ఆలయ



కార్య నిర్వహణ అధికారి ఎం.శ్రీనివాస రావు మంగళవారం నాడు సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రం చీఫ్ ఇంజనీర్ కే.వి.వి. సత్యనారాయణ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.

### నాయుడుపేటలో డిజిటల్ క్లాస్ రూమ్‌ను..
## ప్రారంభించిన సినీనటి మంచు లక్ష్మి

**నాయుడుపేట జులై22 సూర్య న్యూస్:** పట్టణంలోని రాజగోపాల్ పురం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం టీచ్ ఫర్ చేంజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో






ఏర్పాటుచేసిన డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రముఖ సినీనటి మంచు లక్ష్మి ప్రారంభించారు. తొలుత పట్టణంలోని అమరా గార్డెన్ లో ఉన్న తల్లి ఆమె స్మృతి వనంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి తల్లికి మంచు లక్ష్మి నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం కోసం టీచ్ ఫర్ చేంజ్ ఫౌండేషన్ ద్వారా ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల్లో 320 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. తన అమ్మమ్మ స్వగ్రామమైన నాయుడుపేట పట్టణంలో డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ రఫీ, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,టిడిపి నేత జువ్వలపాటి మస్తాన్ పలువురు విద్యాశాఖ అధికారులు మంచు లక్ష్మి కి శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం
### ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్

**చిప్పగిరి జూలై 22 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా విడతల వారీగా అమలు చేస్తుందని ఆలూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి



వీరభద్ర గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధి లోని నేమకల్లు గ్రామంలో గ్రామ టిడిపి నాయకులు సుధా దేవర మహోత్స వమునకు ముఖ్యఅతిథిగా టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుంకులమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో సుపరి పరిపాలన తొలిగడుగు కార్యక్రమమును నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కుటుంబ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మీకు కూడా ప్రభుత్వం తరపున ఏమి వస్తున్నాయి. అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను ఇన్చార్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించుటకు కృషి చేస్తామని వారికి తెలిపారు. అనంతరం ఇంచార్జి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం ఉన్న నాయకుడని, గ్రామాలలో గతంలో అభివృద్ధి అనేది కనపడకుండా ఉండేది. ఇప్పుడు ప్రతి గ్రామంలో కూడా సిసి రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తుందన్నారు. ఆగిపోయిన నగర డోనా రిజర్వాయర్ పనులను త్వరలోనే మొదలు పెట్టుటకు కృషి చేస్తున్నామన్నారు. సాగునీటి సంఘం అధ్యక్షులు కిష్టప్ప, రామచంద్ర,జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు మేకల రవి యాదవ్, తిమ్మయ్య, కరివేముల గోవిందు, శ్రీనివాసులు, సోమశేఖర్ నాయుడు, నాగిరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పెడన పురపాలకకు మహర్దశ

### నేడు రెండు కోట్ల 20 లక్షలు విడుదల

### ఈనెల 28న అమృత్సర్ 2.0 పథకం నిమిత్తం పిలవనున్న టెండర్లు:పురపాలక శాఖ మంత్రి నారాయణ

**పెడన జులై 22 సూర్య న్యూస్:** రాష్ట్రంలోని చిన్న మున్సిపాలిటీల్లో ఒకటైన పెడన మున్సిపాలిటీకి అభివృద్ధి చెందేందుకు నూతన ప్రణాళిక రూపొందించి నిధులు విడుదల చేస్తున్నామని పురపాలక శాఖ మంత్రి పి నారాయణ పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీన నిధులు విడుదల చేస్తామని తదుపరి అనంతరం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించే దిశగా అడుగులు వేయాలని ఆయన దిశ నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన తొలి అడుగు నినాదంతో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నారాయణ గురువారం పెడన పట్టణంలో ముఖ్య అతిథిగా పాల్గొని విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయంలో ఆయన అధికారులకు, కార్యకర్తలకు, ద్వితీయ శ్రేణి నాయకులతో మాట్లాడారు. పురపాలక సంఘ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఇందుకు రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన అంతేకాకుండా ఏడవ వార్డులోని దళిత కాలనీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణ నిమిత్తం 20 లక్షలు మున్సిపల్ శాఖ నుంచి నిధులు శుక్రవారం విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా మరో రెండేళ్లలో పెడన పురపాలక పట్టణాన్ని రోడ్లు డ్రైనేజీ త్రాగునీరు విద్యుత్ వంటి సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించేందుకు కృషి చేస్తామన్నారు గత రాష్ట్ర ప్రభుత్వంలో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ఓటమిపాలైందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వాటిని ప్రజల మీద వివిధ పన్నుల రూపంలో వసూలు చేసి జమ చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి కూటమి ప్రభుత్వానికి ఏర్పడిందని వివరించారు. రాష్ట్ర



ప్రభుత్వానికి నిధులు లేకున్నప్పటికీ ఈ ఏడాది పాలనలో 67 లక్షల తల్లులకు తల్లికి వందనం పథకం నిమిత్తం 10 వేల కోట్లకు పైగా అందించమన్నారు. అలాగే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పున ప్రారంభించి కేవలం ఐదు రూపాయలకే హల్పాహారంతోపాటు భోజనం సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. 2014 నుంచి 19 వరకు లో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు త్రాగునీరు అందించాలని ఏ,ఏ,బి నిధుల నుంచి 86 కోట్ల ఏడు లక్షలు అమృత్సర్ నిధుల నుంచి నాలుగు కోట్ల 42 లక్షలు తో మునిసిపాలిటీల్లోని అన్ని వార్డులకు ఇంటింటికి పైప్లైన్ నిర్మించి తాగునీరు అందించాలన్న దృఢ సంకల్పంతో నిధులను కేటాయించామన్నారు. తదనంతరం జగన్ ప్రభుత్వం రావడంతో నిధులు సద్వినియోగం పరచలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో మళ్లీ ఈ నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చాలని చెప్పుకొచ్చారు. వీటిల్లో 70 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం 30% రాష్ట్రప్రభుత్వం మాత్రమే చెల్లించాలని ఆయన చెప్పారు. ఈ మేరకు ఈనెల 28వ తేదీన టెండర్లు పిలవనున్నట్లు ఆయన వివరించారు. అనంతరం పనులు చేపట్టి రానున్న రెండేళ్లలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ నిర్మించుకున్న వీళ్ళకు ఇంటింటికి త్రాగునీరు పై ప్లాన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు పట్నంలోని 7వార్డు లో ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు, సంబంధిత శాఖ అధికారుల, నాయకుల పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని ఒక్కో శాఖమంత్రి 10 నియోజకవర్గాల్లో పర్యటించి ఈ కార్యక్రమం పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకే ఈ పర్యటనకు వచ్చామని పట్టణ ప్రజలకు వివరించారు. ఒకరిద్దరు మినహా అందరూ కూటమి ప్రభుత్వం పనితీరు బాగుందని చెప్పడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, నియోజకవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు, పార్టీ మండల అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి శిరం ప్రసాద్ లతోపాటు పలువురు కౌన్సిలర్లు మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రెండవ రోజు కొనసాగిన
# నిరసన దీక్షలు


**పార్వతీపురం జూలై 22 సూర్య న్యూస్:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో వసతి గృహాల్లో గతంలో గిరిజన విద్యార్థులకు వైద్య సేవలు చేసిన ఆదివాసీ ఆరోగ్యం (ఏ ఎన్



ఎమ్ ) సిబ్బందిని విధుల్లోకి తీసుకో వాలని గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న దీక్షలు మంగళవారం రెండో రోజు కొనసాగింది. గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్ల సురేష్, నాయకులు తాడంగి గణేష్, ఆదివాసీ ఆరోగ్య సిబ్బంది సుజాత, గౌరిశ్వరి, అరుణ, అమల, గోపాల్, కృష్ణా రావు, చందు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైద్య సిబ్బందిని నియమించి గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసారు.

### మరియాపురం చర్చికి ఆర్థిక సహాయం అందించిన
## జనసేన భోగినేని కాశీ రత్తయ్య (గాంధీ)

**సీతారామపురం జులై 22 సూర్య న్యూస్** మండలంలోని చిన్ననాగంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న మరియాపురం గ్రామంలో ఇటీవల నిర్మించిన నూతన చర్చిని మంగళవారం



ప్రారంభించారు. ఈ ప్రారంభో త్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండల జనసేన నాయకుడు భోగినేని కాశిరత్తయ్య(గాంధీ) 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని చర్చి నిర్వాహ కులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్, ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకుడు భోగినేని కాశీరావు ఆదేశాల ప్రకారం సీతారామపురం మండలంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మరియాపురం చర్చిని సందర్శించామన్నారు. భవిష్యత్తులో మరియాపురం చర్చికి సంబంధించి ఎటువంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు తోట నవీన్, కొత్త జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమ కెరటం వి.ఎస్. అచ్యుతానందన్‌కి...
# ఘన నివాళి

**చర్ల జులై 22 సూర్య న్యూస్ :** 102 సంవత్సరాల జీవిత కాలంలో ఎన్నో పోరాటాలు మరెన్నో ఉద్యమాలు చేసి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసిన కేరళ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి,





సిపిఐఎం పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ ఎస్ అచ్యుతానందన్ మృతి పట్ల చర్ల సిపిఐ ఎం మండల కమిటీ తీవ్ర దిగ్భ్రాం తిని వ్యక్తం చేస్తూ దివికే గేసిన ఉద్యమ కెరటానికి రెడ్ సెల్యూట్ చేసారు. అనంతరం వెలిక్కకతు శంకరన్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి మండల కమిటీ సభ్యులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడారు. వి. ఎస్ గాఅందరికీ చిరపరిచితులైన అచ్యుతానందన్ సుదీర్ఘకాలంగా అస్వస్థతతో బాధపడుతూ సోమవారంమధ్యాహ్నం 3.20 గంటలకు కన్నుమూశారన్నారు. అచ్యు తానందన్ కేరళలోఅనేక పోరాటాలకు నాయకత్వం వహించారనిఈ సందర్భంగా గుర్తు చేసారు. అనంతరం సిపిఎం మండల నాయకులు దొడ్డిహరి నాగ వర్మ మాట్లా డుతూ కామ్రేడ్ ఎస్ అచ్యుతానందన్ అస్పిన్వాల్ కంపెనీలో పనిచేస్తున్న సమయంలో కొబ్బరిపీచు కార్మికులందరినీ సంఘటి తపరిచిన అచ్యుతానందన్ అప్పుడే తొలిసారిగా కేంద్ర కార్మిక సంఘంలో చేరారు. 1940లో కేవలం 17 ఏండ్ల వయస్సులో ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేరారు. కుట్టనాడ్లో భూస్వాముల చేతుల్లో భయంకరమైన దోపిడీకి గురువుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య వుంటూ వారితో కలిసి పనిచేసే బాధ్యతలను ఆయ నకు కృష్ణపిళ్ళై అప్పగించారని అన్నారు. ట్రావెన్కూర్ దివాన్కు వ్యతిరేకంగా పున్నప్రా – వాయలార్ తిరుగుబాటు సమయంలో వీఎస్ అజ్ఞాతంలోకి వెళ్ళాల్సి వచ్చిందని అరెస్టయిన తర్వాత కస్టడీలో ఆయన తీవ్ర వేధింపులను ఎదుర్కొనాల్సి వచ్చిందని 1956లో ఐక్య కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీకి విఎస్ ఎన్నికయ్యా రని 1958లో నేషనల్ కౌన్సిలు ఎన్నికయ్యారని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)ను ఏర్పాటు చేయడానికి నేషనల్ కౌన్సిల్ను వీడి బయటకు వచ్చిన 32మంది సభ్యుల్లో అచ్యుతానందన్ చివరి వారని, 1980 నుండి 1991 వరకు సీపీఐ(ఎం) కేరళ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన పనిచే శారని వర్మ విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కన్వీనర్ పొడుపు కంటి సమ్మక్క, సి ఐ టి యు మండల నాయకులు పామారు బాలాజీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఊడుగుల సారొని, డివైఎఫ్ఐ నాయకులు సామల సాంబ, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ద్వారా సేవలు విస్తృతం చేయాలి

### పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ శివశంకర్

**గన్నవరం జులై 22 సూర్య న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా 220 పైగా దేశాల్లో 107 సంవత్సరాలకు పైగా అత్యవసర సేవలు అందిస్తున్న ఏకైక స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్ క్లబ్ మాత్రమే అని క్షేత్రస్థాయిలో లయన్స్ క్లబ్స్ ద్వారా సేవలు మరింత విస్తృతం చేయాలని పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లైన్ లింగం శివశంకర్ అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిన్నరాత్రివైభవంగానిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా దృష్టి సంరక్షణ,అన్న ప్రసాద వితరణ, యువత సాధికారత , మధుమేహంపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కోట్లాదిమంది ప్రజల అవసరాలను గమనించి సేవలు అందిస్తుందని తెలిపారు . ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్తు సాయంగా కోట్లాది రూపాయలు వెచ్చించిన ఘనత లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థకే దక్కుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వారెన్ బఫెట్ బిల్ గేట్స్ లాంటి మేధావులు లయన్స్ క్లబ్ తో పనిచేయటానికి ఆసక్తి చూపుతున్నారంటే లయన్స్ ఇంటర్నేషనల్ గొప్పతనం అర్థమవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో కూడా ప్రజల అవసరాలను గుర్తించి



అనుగుణంగా సేవలందించేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పంచకర్ల చక్రవర్తి, కార్యద ర్శిగా మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారిగా అక్కినేని రాఘవేంద్రరావు, నందిగం స్వామి ,ఆళ్ల గోపాలకృష్ణ, గూడపాటి రత్న శేఖర్ లతో కూడిన కార్యవర్గాన్ని లైన్స్ జిల్లా పూర్వపు గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్లు జే ఎన్ శంకర్ గుప్తా, వై పి సి ప్రసాద్, గద్దే శేషగిరి, వైస్ గవర్నర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దినేని చక్రధర్, ముత్య ప్రసాద్ ,దుత్తా శ్రీనివాస్, కొల్లి రామకృష్ణ ప్రసాద్, జాన్ బాబు, భాను సుందర్ కుమార్, రీజినల్ చైర్మన్ గాజుల రామారావు, టిడిపి నాయకులు దయాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయి కళ్యాణి, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, రాజీవ్, ప్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కాకాని బాబు, చిన్నాల చిన్నా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.